
# తానా పత్రిక

## Telugu Association of North America

❖ Volume - 28 ❖ Issue - 7 ❖ April-May 2021



# We congratulate

# TANA

## on it's
## Successful completion of
## 22nd National Conference

A real estate investment firm that prides itself on expanding your investment portfolio while standing firm on our commitment to grow with you.





ilan™

*Chowdary 'Charlie' Yalamanchili, President*

www.ilaninvestments.com • charlie.yalamanchili@ilaninvestments.com

(281) 444-1585 Phone • (832) 415-0333 Fax

4420 Cypress Creek Parkway • Houston, TX 77068

EQUAL HOUSING OPPORTUNITY

తానాపత్రిక పాఠకులకు, శ్రేయోభిలాషులకు

ఉగాది శుభాకాంక్షలు



# Vadilal
Ice creams

## రుచికరమైన అనుభూతి

Relish the most authentic Indian treats from Vadilal,
a brand with a 100-year-old legacy of
serving goodness and happiness.




Made From 100% Milk

NO EGGS.
NO PRESERVATIVES.
NO ARTIFICIAL FLAVORS.

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732

26233 Taft RD, Novi, MI 48374

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

Volume-28 Issue-7

April-May 2021


***Our Mission***

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**


*Editor*

**Sai Brahmanandam Gorti**

Email: gorthib@gmail.com

*Associate Editors*

**Naveen Vasireddy** (India)

Email: kathanaveen@gmail.com

**Ravi Potluri** (USA)

ravicpotluri@gmail.com



The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.





*President*
**Jayasekhar Talluri**
(631) 523-1999; president@tana.org

*Executive Vice President*
**Anjaiah Chowdary Lavu**
(770)235-2709; evp@tana.org

*Immediate Past President*
**Satish Vemana**
(703) 731-8367

*Secretary*
**Ravi Potluri**
(267) 252-2496; secretary@tana.org

*Treasurer*
**Sateesh Vemuri**
(925) 989-4536; treasurer@tana.org

*Joint Secretary*
**Ashok Babu Kolla**
(270) 293-0003

*Joint Treasurer*
**Venkat Koganti**
(848) 203-2118

*Community Services Coordinator*
**Malli Vemana**
(646) 824-3349

*Cultural Services Coordinator*
**Sunil Pantra**
(248) 469-2349

*Women Services Coordinator*
**Sirisha Tunuguntla**
(904) 294-5655

*International Coordinator*
**Lakshmi Devineni**
(732) 822-2493


*Sports Coordinator*
**Lokesh Naidu Konidala**
(469) 585-9064

*Councilor-at-large*
**Vinay Kumar Maddineni**
(917) 685-4383

*Chairman, Board of Directors*
**Harish Koya**
(203) 521-6945

*Chairman, Foundation*
**Niranjan Srungavarapu**
(248) 342-6872

*Regional Coordinators*
**Suresh Kakarla**
Appalachian - (919) 370-0136
**Anil. C. Uppalapati**
Capital
**Sambaiah Dodda**
DFW
**Satish Chundru**
Mid-Atlantic - (717) 418-8324
**Vijay Krishna Chilmakur**
Midwest
**Koteswara Rao Kandukuri**
New England; (508) 287-5283
**Raja Kasukurthi**
New Jersey; (201) 270-8648
**Sumanth Ramsetti**
New York; (917) 399-0459
**Kiran Duggirala**
North; (732) 781-8102
**Saivinodh Thotakura**
North Central; (502) 418-2979
**Devendra R Lavu**
North West; (503) 780-7318
**Rajanikanth Kakarla**
Northern CA; (510) 509-8748
**Srinivasa R. Yalavarthi**
Ohio Valley; (732) 983-7841
**Naveen Kalagara**
Rocky Mountains; (480) 652-4455
**Sridhar Talluri**
South Central
**Kiran Gogineni**
South East; (347) 307-4457
**Murali Talluri**
South West; (512) 917-8686
**Suresh C. Kandepu**
Southern CA; (714) 623-9852




**ముఖచిత్రం:** డా॥ కాకర్ల సుబ్బారావు
**చిత్రకారుడు:** గిరిధర్ అరసవిల్లి

**ఉగాది చిత్రం :** గిరిధర్ పొట్టెపాలెం




**TANA Aadharana Phase II Beneficiers**
16



**తానా ఆదరణ లబ్ధిదారుడి లేఖ**
18



**నివాళి**
**డా॥ కాకర్ల సుబ్బారావు**
20



**నివాళి**
**చంద్ర**
38



**వంశీ పాలమారిన జ్ఞాపకాలు**
**మైక్‌సెట్ గోపాలం**
32


# ఇంకా...


| | |
|---|---|
| Editorial | ... 07 |
| President Message | ... 09 |
| TANA Executive Committee | ... 10 |
| TANA Regional Coordinators | ... 11 |
| TANA Board of Directors | ... 12 |
| TANA Foundation | ... 13 |
| TANA Foundation Donation Form | ... 14 |
| TANA Aadharana Donors | ... 15 |
| డా॥ కాకర్ల సుబ్బారావు జ్ఞాపకాలు | ... 22 |
| Roots of TANA - *Prof. Kakarla Subbarao* | ... 26 |
| కవిత- వరాన్వేషణ - డా॥ కాకర్ల సుబ్బారావు | ... 27 |
| Heart Health: Focus Indians and Indian Immigrants - *Vemuri S. Murthy* | ... 28 |
| కథ - కొ(ట్రవ్వ - మన్నం సింధుమాధురి | ... 42 |
| సు(ప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఎన్.వి. రమణ | ... 50 |
| కొసరిపాటల కొసరాజు - చం(ద్రహాస్ | ... 52 |
| రెండోసారి కరోనా విలయం... - శ్రీ అట్లూరి & జలపతి | ... 62 |





## సంపాదకీయం

తానాపత్రిక పాఠకులకి ప్లవనామ సంవత్సర ఉగాది, మేడే శుభాకాంక్షలు!

ఈ సంచిక కాస్త ఆలస్యంగా ఏప్రిల్, మే కలిపి అందిస్తున్నాము.

కొన్ని అనివార్య కారణాల వలన ఆలస్యం జరిగింది. ఉగాదికి ప్రత్యేక సంచిక తీసుకొద్దామన్న ప్రయత్నంతో ఆర్టిస్ట్ గిరిధర్ పొట్టెపాలంగారిని అడిగిన వెంటనే ప్రత్యేకంగా బొమ్మ గీసిచ్చారు కూడా. వారికి మా తరపున ధన్యవాదాలు.

తానా ఫౌండింగ్ అధ్యక్షులు కాకర్ల సుబ్బారావుగారి ఆకస్మిక మరణంతో వారి ముఖచిత్రంతో ఈ సంచిక తీసుకొచ్చాము. వారికి తానాపత్రిక తరపున నివాళులు.

తెలుగు చిత్రకారుల పేర్లు తలిస్తే చప్పున తట్టేవి వడ్డాది పాపయ్య, బాపు. వీరి మాయలో పడి తమ గీతల్ని వారి గీతల దారుల్లోనే పయనింప చేసిన చిత్రకారులు ఎంతోమంది. బాపు దారిలో పయనించినప్పటికీ తనకంటూ ఒక ఒరవడీ, శైలీ అలవరచుకున్న చిత్రకారుడు చంద్ర ఇహ లేరన్న వార్త ఎంతోమంది అభిమానుల్ని బాధాలోకంలోకి నెట్టింది. ఎంతోమంది రచయితల పుస్తకాలకి తోరణాల్లా ఉంటాయి చంద్ర బొమ్మలు. చంద్ర కేవలం చిత్రకారులే కాదు, మంచి కథకులు కూడా. ఒకవైపు కుంచె మరోవైపు కలము ధరించిన వ్యక్తి. కళాకారులకి మరణం ఉండదు. వారి కళానైపుణ్యం మనల్ని పలకరిస్తూనే ఉంటుంది, ఎప్పటికీ. చంద్రగారికి తానాపత్రిక తరపున నివాళులు.

ఈ మారు వచ్చిన కరోనా వలన ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు. వారిలో కొంతమంది రచయితలూ, కళాకారులూ ఉన్నారు. వారి కుటుంబ సభ్యులందరికీ తానాపత్రిక తరపున సంతాపం తెలియజేస్తున్నాము.

ఇండియాలో కరోనా మరోసారి విజృంభించింది. మీ కుటుంబీకులకి మీరు ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్లు వంటివి సాయం చెయ్యాలనుకుంటే తానా వారిని సంప్రదించండి.

క్రితం ఏడాది పూర్తిగా కరోనా పాలయ్యింది. ఈ ఏడాది కరోనా నుండి బయటపడి మామూలు జీవితానికి ఈ క్రొత్త ఉగాది తలుపులు తీసి సంతోషంతో స్వాగతిస్తుందని ఆశిస్తూ ...

అభినందనలతో...

సాయి బ్రహ్మానందం



PRESTIGIOUS GATED COMMUNITY BY

INDU INFRA PROJECTS

# IN KURNOOL, A.P.

NRI VILLAS



## AMENITIES

- Entrance Arch with Gate.
- 24 hours security.
- Solar fencing.
- CC cameras surveillance covering entire site.
- Intercom facility from security gate to all Villas.
- Landscaped streets with avenue plantation.
- Children's park with Tot lot.
- Underground drainage.
- Underground electrical cables with street lighting.
- Walking track with Cobble stone paving.



Club House with Smimming Pool



Childrens Play Area



Well developed Graden



Yoga& Gym Hall

Member CREDAI

INDU INFRA PROJECTS
Creating Great Places to Live

**INDU INFRA PROJECTS**
H.No. 87/1165. Nagireddy Revenue Colony,
Beside HDFC Bank, Nandyal Road, Kurnool.
Tel: **9393359907, 9949077633, 9848618949**
www.induprojects.net



# *President's Message*

**JAYASEKHAR TALLURI**
***President***

తానాపత్రిక పాఠకులకీ, సభ్యులకీ, కార్యకర్తలకీ అందరికీ ఉగాది, మేడే శుభాకాంక్షలు!

తానా ఫౌండింగ్ ప్రెసిడెంట్ శ్రీ కాకర్ల సుబ్బారావు పరమపదించారు.

ఆయన ఆత్మకి శాంతి కలగాలని తానా సభ్యులందరి తరపునా నివాళులర్పిస్తున్నాము.

ఆయన అమెరికాలోని తెలుగువారికే కాదు, రెండు తెలుగు రాష్ట్రాలవారికీ స్ఫూర్తి ప్రదాయకులు. వారి మరణం మా అందరికీ తీరని లోటు. ఆయన ఆత్మకి శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాము.

ప్రస్తుతం ఇండియా కరోనా విపత్కర పరిస్థితుల్లో చిక్కుకుంది. ఈ సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల వారికి కోటి రూపాయల వ్యయంతో ఆక్సిజన్ పరికరాలూ, మందులూ తానా తరపున పంపిణీ చేస్తున్నాము.

అక్కడ మీ కుటుంబీకులెవరికైనా మీరు సాయం చెయ్యాలనుకుంటే తానా ద్వారా మేము అందించ గలము. రెడ్ క్రాస్ సంస్థతో కలిసి ఇండియాలో కరోనా బాధితులకి టాబ్లెట్స్ వంటివి సాయం చెయ్యడానికి తానా పనిచేస్తోంది.

తానా ఎన్నికలు చివరి దశకి చేరుకున్నాయి. సభ్యులందరికీ బ్యాలెట్ పేపర్లు మెయిల్ ద్వారా చేరుతాయి. తానా సభ్యులందరూ తమ ఓటు హక్కుని సద్వినియోగపరుచుకుంటారని ఆశిస్తున్నాను.

ఎవరు గెలిచారన్నది ముఖ్యం కాదు; తానా విజయమే మన విజయం.

అందరం కలిసిగట్టుగా పనిజేసి తానా ఖ్యాతి మరింత ఉన్నత శిఖారలకి చేర్చాలని ఆశిస్తూ...

మీ
జయ్ తాళ్లూరి

# TANA EXECUTIVE COMMITTEE - 2019-2021



**Jayasekhar Talluri**
*President*



**Anjaiah Chowdary Lavu**
*Executive Vice President*



**Satish Vemana**
*Past President*



**Ravi Potluri**
*Secretary*



**Sateesh Vemuri**
*Treasurer*



**Ashok Babu Kolla**
*Joint Secretary*



**Venkat Koganti**
*Joint Treasurer*



**Malli Vemana**
*Cummunity Services Coordinator*



**Sunil Pantra**
*Cultural Services Coordinator*



**Sirisha Tunuguntla**
*Women Services Coordinator*



**Lakshmi Devineni**
*International Coordinator*



**Lokesh Naidu Konidala**
*Sports Coordinator*



**Vinay Kumar Maddineni**
*Councilor-at-large*



**Harish Koya**
*Chairman*
*Board of Directors*




**Niranjan Srungavarapu**
*Chairman*
*TANA Foundation*

# REGIONAL COORDINATORS



**Suresh Kakarla**
*Appalachian*



**Anil. C. Uppalapati**
*Capital*



**Sambaiah Dodda**
*DFW*



**Satish Chundru**
*Mid-Atlantic*



**Vijay Krishna Chilmakur**
*Midwest*




**Koteswara Rao Kandukuri**
*New England*



**Raja Kasukurthi**
*New Jersey*



**Sumanth Ramsetti**
*New York*



**Kiran Duggirala**
*North*



**Saivinodh Thotakura**
*North Central*



**Devendra R Lavu**
*North West*



**Rajanikanth Kakarla**
*Northern CA*



**Srinivasa R. Yalavarthi**
*Ohio Valley*




**Naveen Kalagara**
*Rocky Mountains*




**Kiran Gogineni**
*South East*



**Sridhar Talluri**
*South Central*



**Murali Talluri**
*South West*



**Suresh C. Kandepu**
*Southern CA*

# TANA BOARD OF DIRECTORS - 2019-2021



**Harish Koya**
*Chairman*



**Murali Vennam**
*Secretary*



**Jagadish Prabhala**
*Treasurer*



**Dr. Hanumaiah Bandla**
*Director*



**Srinivas Lavu**
*Director*



**Dr. Nagendra Srinivas Kodali**
*Director*



**Dr. Chowdary Jampala**
*Director*



**Jayasekhar Talluri**
*Ex Officio Member*
*President*



**Satish Vemana**
*Ex Officio Member*
*Past President*



**Anjaiah Chowdary Lavu**
*Ex Officio Member*
*Executive Vice President*



**Ravi Potluri**
*Ex-Officio Member*
*Secretary, EC*



**Sateesh Vemuri**
*Ex-Officio Member*
*Treasurer, EC*



**Niranjan Srungavarapu**
*Ex-Officio Member*
*Chairman, TANA Foundation*



**Ravi Mandalapu**
*Ex-Officio Member*
*Secretary, TANA Foundation*




**Sasikanth Vallepalli**
*Ex-Officio Member*
*Treasurer, TANA Foundation*


# TANA FOUNDATION 2019-2021


**Niranjan Srungavarapu**
*Chairman*


**Ravi Mandalapu**
*Secretary*


**Sasikanth Vallepalli**
*Treasurer*


**Hema C Kanuru**
*Joint Secretary*



**Ramakanth Koya**
*Trustee*


**Ravi Samineni**
*Trustee*



**Bhakta Balla**
*Trustee*


**Srinivas Chand Gorrepati**
*Trustee*



**Sivaram Yarlagadda**
*Trustee*


**Viswanatha Nayunipati**
*Trustee*


**Rao Yalamanchili**
*Trustee*


**Venkata R Yarlagadda**
*Trustee*


**Srikanth Polavarapu**
*Trustee*


**Suresh Puttagunta**
*Trustee*


**Jayasekhar Talluri**
*Ex-Officio, President*

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ______________________________________________________________

Address: ______________________________________________________________________

Email Address:___________________________________ Phone:________________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600)
  (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ________________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: _____________________ (Payable to TANA Foundation)

Credit Card Number: __________________________________________________________

Billing Address: ______________________________________________________________

CV Code: _________________

*Please mail the completed form to:*

**TANA Foundation**
**Treasurer**
26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

TELUGU ASSOCIATION OF NORTH AMERICA

# తానా ఆదరణ

దివ్యాంగుల జీవితాల్లో ఆశాజ్యోతి

కావాలి మనందరికి ప్రేరణ



**JAY TALLURI**
President



**NIRANJAN SRUNGAVARAPU**
Foundation Chairman

SAMINENI VYAJJAIAH MEMORIAL TRUST



**DISTRIBUTING BATTERY TRI-CYCLES**

## TANA AADHARANA DONORS

### COLUMBUS, OH, USA

| | | |
|---|---|---|
| Sai Siva Prasad Nidamanuri | Sridhar Lagishetty | Vijaya Kotla |
| Sankar Ravula | Srini Yalavarthi | Vikram Prabhala |
| Satya Bandaru | Sudhir Kanagala | Vikram Thurpunati |
| Sekhar Katta | Sundar Krosuri | Vikranth Kodali |
| Shawn Nemeth | TP Reddy | Vinay Nunna |
| Shravan Chidrupa | Venkata Araveeti | Vishnu Tumula |
| Shyam Gadde | Venu Chava | Vamsi Namala |
| Siddharth Revuru | Venu Edupuganti | Venkat Kupari |
| Siva Chava | Sivakrishna Mandalapu | Srikanth Polavarapu |

### OTHER CITIES

| | | |
|---|---|---|
| Sirisha Thunuguntla<br>New York | Sunil Pantra<br>Detroit, MI | Venkat Yarlagadda<br>Mississippi |
| Sudhakar Ganapathy<br>Fremont, CA | Srikanth Polavarapu<br>Dallas, TX | Vamsi Vasireddy<br>NewJersey, NJ |
| Satish Vemana<br>Washington DC | Srini Lavu<br>Georgia, Atlanta, GA | Venkat Koganti<br>California |
| Sarath Kommineni<br>Clevland, Oh | Vinod Challagundla<br>Florida | Srinivas Orugnati<br>Newyork |
| Sumanth Ram<br>Newyork | Shashank Yarlagadda<br>Mississippi | |

# TANA AADHARANA PHASE II BENEFICIERS





























DISTRIBUTION OF
BATTERY TRI-CYCLES





Dr. K. AZARIAH MEMORIAL MEETI



DISTRIBUTION OF
BATTERY TRI-CYCLES


తానా ఆదరణ లబ్ధిదారుడి లేఖ

# నేను నా ఆధునిక వాహనం (ట్రై సైకిల్)



27 ఏప్రిల్ 2021,
వీరవరం, ఆంధ్రప్రదేశ్, భారతదేశం

నా పేరు ఆదిమూలం వీరబాబు. నేను వీరవరం గ్రామంలో నివసిస్తున్నాను.వలంటీర్‌గా స్కూల్లో టీచర్‌గా పనిచేస్తున్నాను. మా పాఠశాలలో ఇంతక ముందు పనిచేసిన జి. నాగేశ్వరరావు మాస్టర్ ఓరోజు కాల్ చేసి నా ఫ్రెండ్ సైంటిఫిక్ శ్రీనివాస్ స్కూల్స్‌లో స్టూడెంట్స్‌కి అనేక అద్భుత మైన సైన్స్ సంబంధిత విషయాలు చాలా బాగా వివరిస్తా రన్నారని, సైంటిఫిక్ శ్రీనివాస్, అయన స్నేహితుడు శేషగిరి రావు మండవ పాఠశాల విద్యార్థులకు మా గ్రామ చుట్టు ప్రక్కల ఉన్న కడియం నర్సరీలను చూపించడానికి వస్తున్నా రని, ఆ పిల్లలకు భోజనవసతి కల్పించమని చెప్తే ఆ విధంగా శ్రీనివాస్‌గారు 14 మార్చ్ 2021న పరిచయం అయ్యారు.

అప్పుడు నేను నా ట్రై సైకిల్ని ఒక స్టూడెంట్ చేత అర కిలోమీటరు దూరం గెంటించుకుంటూ వెళ్లి, భోజనాలు వారికి అప్పగించడం జరిగింది. అప్పుడు సైంటిఫిక్ శ్రీనివాస్ దృష్టి నా ట్రై సైకిల్‌పై పడి, పైన హ్యాండ్ వీల్‌కి చైన్ ఎందుకు లేదని అడిగారు.

ఆ స్థితి ఎలా ఉందంటే నాకు రైట్ హ్యాండ్ సరిగా వర్క్ చేయదు. చక్రాన్ని తిప్పలేని కారణంగా నా స్టూడెంట్ ఆవిధంగా తోసుకుంటూ రావటం జరిగింది. శ్రీనివాస్‌గారు అప్పుడు నన్ను చూసి నా గురించి తెలుసుకుని, 'ఏదో ఒకటి చేయాలి వీరబాబు నీకు,' అన్నారు.

తరువాత శేషగిరిరావుగారు 'ఆదరణ' గురించి పూర్తి వివరాలు శ్రీనివాస్‌గారితో ప్రస్తావించటం జరిగింది. అప్పుడు ఆయన 'ఆదరణ' ప్రోగ్రాంను నడిపిస్తున్న రవి సామినేనిగారిని సంప్రదించగా, రవిగారు, వారి మిత్రులు కలసి అడిగేందే తడువుగా నాకు రీ ఛార్జింగ్ బ్యాటరీతో నడిచే మోటార్ ఉన్న ఈ ట్రై సైకిల్‌ను పంపించి నాకు నేనుగా కదలి స్కూల్‌కి వెళ్లి పిల్లలకి పాఠాలు చెప్పటానికి శక్తి అందించారు.

ఆవిధంగా మాలాంటి వారిపట్ల దేవుడిలా 'ఆదరణ' వ్యవస్థాపకులు, తానా ఫౌండేషన్ ట్రస్టీ రవి సామినేనిగారి ద్వారా ఛార్జింగ్ బేస్డ్ ట్రై సైకిల్‌ను ఇచ్చినందుకు జన్మ జన్మల రుణపడి ఉంటాను.

ఈ కార్యక్రమానికి భాగాస్వాములైన రవి సామినేని, రాకేష్ సామినేని, రాజ్ ఛావా, యమ్ షఫా భారీ, స్వాతి సత్యనారాయణ, టి.పి రెడ్డి, విక్రమ్ ప్రభల, రాం మండ, మొహన్ గండేలకి పేరు పేరునా నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ విధంగా ఇంకా ఎంతో మందికి మీ అమూల్యమైన సహాయ సహకారాలు అందజేయగలరని ఆశిస్తూ, అలాగే మీకు మీ కుటుంబ సభ్యులకు కూడా ఆయురారోగ్యాలు ఇచ్చి ఆ భగవంతుడు సర్వదా శుభం కలుగుజేయాలని కోరుకుంటూ మీ ఆదరాభిమానాలు గైకొన్న...

మీ
వీరబాబు

WWW.TECHINSURANCEINC.COM

YOUR EMPLOYEES HEALTH
OUR PROMISE



HEALTH INSURANCE FOR IT COMPANIES

BUSINESS INSURANCE

VISITORS INSURANCE



MURALI TALLURI
FOUNDER
+1 (512) 917 - 8686
murali@techinsuranceinc.com

TECH INSURANCE AGENCY
EMPLOYEE BENEFITS & BUSINESS INSURANCE

(512) 917-8686
Fax:1-512-829-3488

Contact us:3000 Polar Ln, Unit#802
Cedar Park ,TX,78613

# TANA AADHARANA Donated Battery Tricycle

Mr. Ramu son of apartment watchmen in Nallakunta, Hyderabad approached TANA through Arunark Kolipaka to provide a battery Tricycle. His father is a watchman and he needs help. TANA is glad to help this needy, by providing a battery-operated tri-cycle.

We (TANA) thank all the following donors' Anil Vadhi, Raja Kasukurthi, Sriman Yarlagadda, Saurabh Chowdhary, Ravi Chandra Vadlamudi, Naveen Gudipally, Srikanth Veturi, Sundar Krosuri, and Rammohan Gande For your generous donation.

Ravi Samineni coordinated this activity and donated on May 4th, 2021.





## యువత ప్రతిభకి పట్టం

మన పిల్లలు ఎందరో అనేక రంగాలలో అసాధారణ ప్రతిభా పాటవాలని ప్రదర్శిస్తున్నారు. ఇటువంటి అసాధారణ ప్రతిభావంతులెవరైనా మీకు తెలిస్తే దయచేసి మాకు తెలియచెయ్యండి. తానాపత్రికలో పరిచయం చేద్దాము.

***Please email to editor@tana.org***

## నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ (నిమ్స్) వ్యవస్థాపకుడు

# డా॥ కాకర్ల సుబ్బారావు



***ప్రఖ్యాత రేడియాలజిస్టు, నిజాం వైద్య విజ్ఞాన సంస్థ (నిమ్స్) రూపశిల్పి, పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ కాకర్ల సుబ్బారావు ఏప్రిల్ 16న తుది శ్వాస విడిచారు. మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావుకు సన్నిహితుడు, మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాంతో అనుబంధం కలిగిన డా॥ కాకర్ల సుబ్బారావు రేడియలాజికల్, ఇమేజింగ్ ఎడ్యుకేషనల్ సైన్సెస్ ట్రస్టును ఏర్పాటు చేశారు.***


***తానా వ్యవస్థాపక అధ్యక్షులైన డా॥ కాకర్ల సుబ్బారావుగారికి తానాపత్రిక నివాళులర్పిస్తోంది.***

కృష్ణా జిల్లా పెదముత్తేవిలో కాకర్ల వెంకటరత్నం, మాణిక్యమ్మ దంపతులకు 1925 జనవరి 25న జన్మించిన సుబ్బారావు మచిలీపట్నం హిందూ కాలేజీలో ఇంటర్మీడియట్ చదివే సమయంలో క్విట్ ఇండియా ఉద్యమంలోనూ పాల్గొన్నారు. ఆంధ్రా మెడికల్ కాలేజీలో 1946లో వైద్యవిద్యలో చేరారు.

ఉన్నత విద్యను అభ్యసించాలనే ఆకాంక్షతో 1951లో అమెరికా వెళ్లిన సుబ్బారావు అక్కడి బ్రాంక్స్ ఆస్పత్రిలో పార్ట్‌టైమ్ ఉద్యోగం చేస్తూ, న్యూయార్క్ వర్సిటీలో రేడియాలజీలో ఎంఎస్ పూర్తి చేశారు. ఎయిమ్స్‌లో అవకాశం కల్పిస్తానని నాటి కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి అమృత్ కౌర్ హామీ ఇవ్వడంతో 1958లో స్వదేశానికి తిరిగొచ్చారు. కానీ, అప్పటి రాజకీయ పరిస్థితుల వల్ల ఆమె పదవి కోల్పోవడంతో హైదరాబాద్ వచ్చి, రూపాయి గౌరవ వేతనంతో ఉస్మానియా ఆస్పత్రిలో రేడియాలజిస్టుగా చేరారు. అదే ఏడాది ఉస్మానియా మెడికల్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా చేరి, ఐదేళ్లలోనే ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందారు. 1968వరకు ఆచార్యుడిగా సేవలందించారు. 1970లో తిరిగి అమెరికా వెళ్లారు. తానా వ్యవస్థాపక అధ్యక్షుడిగా సేవలందించారు.

తెలుగునాట ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఆస్పత్రి నిర్మించాలనే ఆశయంతో కాకర్ల సుబ్బారావును నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ స్వదేశానికి ఆహ్వానించగా అమెరికా నుంచి తిరిగొచ్చిన ఆయన 1985 డిసెంబరు 2న నిమ్స్ తొలి డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. నిజాం ఆస్పత్రిని కార్పొరేట్ ఆస్పత్రులకు దీటుగా తీర్చిదిద్దారు. ఆ తరువాత తిరుపతి స్విమ్స్ ఆస్పత్రి పాలక మండలి చైర్మన్‌గానూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్యసలహాదారుడిగా సేవలందించారు. 1997 మే 8న తిరిగి నిమ్స్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన కాకర్ల 2004 వరకూ కొనసాగారు.

1992లో మారిషస్ ప్రభుత్వ వైద్య సలహాదారుడిగా వ్యవహరించారు. ఎన్టీఆర్ యూనివర్సిటీ నుంచి 2008లో డాక్టర్ ఆఫ్ సైన్సెస్ పట్టా పొందారు. రేడియాలజీలో తన అనుభవాన్ని భావితరాలకు అందించాలనే సంకల్పంతో 2007లో రేడియోలాజికల్ అండ్ ఇమేజింగ్ ఎడ్యుకేషనల్ సైన్సెస్ (ట్రస్టు)ను నెలకొల్పారు. తుది వరకు నిమ్స్ కిమ్స్ వైద్య కళాశాలలో పాఠాలు బోధించారు. గతంలో బసవ తారకం కేన్సర్ ఆస్పత్రికి ట్రస్టీగానూ వ్యవహరించారు. 2000లో కాకర్ల సుబ్బారావును భారత ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది. రేడియాలజిస్టు ఆఫ్ మిలీనియం అవార్డుతో పాటు అనేక అవార్డులను అందుకున్నారు.




### తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా - తానా వ్యవస్థాపక అధ్యక్షుడు

# డా॥ కాకర్ల సుబ్బారావు

***తాననుకున్న వృత్తిలో అడుగుపెట్టలేకపోయినా, అంది వచ్చిన అవకాశంతోనే అత్యున్నత స్థానానికి చేరుకున్నారు డా॥ కాకర్ల సుబ్బారావు. ఎనభయ్యారేళ్ల ప్రాయంలోనూ ఎంతో చలాకీగా కనిపించే ఆ చైతన్యశీలికి వైద్యవృత్తే సర్వస్వం. తానా ఏర్పాటులో ప్రముఖ పాత్ర వహించి, దాని ప్రథమ అధ్యక్షుడిగా ఉన్నారు. పద్మశ్రీ, లైఫ్‌టైమ్ అఛీవ్‌మెంట్, రేడియాలజిస్ట్ ఆఫ్ ది మిలీనియం, ప్రతిభామూర్తి అవార్డులను అందుకున్నారు. తన జీవనయానంలోని అనేక పార్శ్వాలు ఆయన మాటల్లోనే...***

చదువుకోవడం నాకిష్టమే. కానీ మెడిసిన్ చదవాలని నేనెప్పుడూ అనుకోలేదు. చిన్నప్పుడు నేను లెక్కలు బాగా చేసేవాణ్ణి. మా ఇంట్లోవాళ్లు కూడా నన్ను ఇంజనీర్‌నే చేయాలనుకున్నారు. కానీ ఈరోజు నేను డాక్టరు కావడానికి నా చిన్ననాటి స్నేహితుడు పద్మనాభయ్యే కారణం.

మాది కృష్ణాజిల్లాలోని పెదముత్తేవి గ్రామం. మా తల్లిదండ్రులు వెంకటరత్నం, మాణిక్యమ్మలు. వారికి నేను నాలుగో సంతానం. మాది మధ్యతరగతి కుటుంబం. నేనే చిన్నవాణ్ణి. మా నాన్నగారికి చదువు మీద చాలా ఆసక్తి ఉండేది. ఎలాగైనా నన్ను ఇంజినీర్ని చేయాలనుకున్నారు. అప్పట్లో మా ఊళ్లో స్కూలు ఉండేది కాదు. మాకు చదువు చెప్పటానికి ఓ ప్రైవేటు టీచరు ఉండేవారు. ఆయన పేరు కె. రంగారావు. ఏడోతరగతి వరకూ ఆయన దగ్గరే. బయటకెళ్లి ఆడుకోవడానికి ఉండేది కాదు. అమావాస్యకీ పౌర్ణమికీ సెలవు. రోజూ 10, 15 పేజీల చూచిరాత హోంవర్కు... ఏడోక్లాసు వరకూ అంతే. ఏడు నుంచి పది దాకా మా ఊరికి సమీపంలోని చల్లపల్లి స్కూల్లోనే.


అప్పట్లో తెలుగు మాష్టారు సూరన్నగారని ఉండేవారు. చాలా బాగా చెప్పేవారు. అందుకే కాస్త కవిత్వమూ ఒంటబట్టింది. అయితే అది స్కూలు మ్యాగజైన్‌కే పరిమితం. ఎస్.ఎస్.ఎల్.సి. సెకండ్ క్లాస్‌లో పాసయ్యాను. లెక్కల్లో మంచి మార్కులే

వచ్చాయి. ఇంగ్లీష్ వెరీ పూర్. పాస్ మార్కు పద్దెనిమిది అయితే నాకొచ్చినవి 23. కానీ మా స్కూల్లో అదే ఫస్టు మార్కు. మెడిసిన్ చదవడానికి ఫీజులు ఎక్కువ ఉండటం, పైగా అది ఆరేడేళ్లు చదివితేగానీ పూర్తవదన్న అపోహ... అందుకేనేమో మా ఇంట్లో అంతా నన్ను ఎలాగైనా ఇంజినీర్ని చేయాలనుకున్నారు. నాకు ఇంట్లో ఏం చెబితే అదే. సొంత అభిప్రాయాలేం లేవు. కానీ చిన్నప్పటి నుంచీ నాలో కొంత సైంటిఫిక్ ఎప్రోచ్ ఉండేదనే చెప్పాలి. ఆ రోజుల్లో దళితుల్ని ఇళ్లలోకి రానిచ్చేవారు కాదు. ఏమవుతుందని నేను ఎదురు ప్రశ్నించేవాణ్ణి. అలాగే పీరియడ్స్ టైమ్‌లో ఆడవాళ్లు వేరే గదిలో ఉండేవారు. ఎందుకలా అని అడిగితే, ఆ సమయంలో వాళ్లు దేన్నీ తాకకూడదనీ, పాలు విరిగిపోతాయనీ చెప్పేవారు. కానీ నేను మా వదిన చేతుల్లో పాలు పోసి చూసి విరగలేదే అనేవాణ్ణి. అలాగే ఆరోజుల్లో నన్ను ఎక్కువగా కదిలించింది కూలి డబ్బులు ఇవ్వడానికి పనివాళ్లను పదేపదే తిప్పడం. వాళ్లు రోజూ వచ్చి అలా గంటలు గంటలు ఇళ్ల ముందు నిలబడటం బాధనిపించేది.

కాలేజ్‌కి వచ్చిన తరువాత గాంధీ, నెహ్రూల సిద్ధాంతాలకు ప్రభావితుణ్ణయ్యాను. నిజానికి అప్పట్లో మేం కూడా జైలుకి వెళ్లాల్సిన వాళ్లమే. కానీ మా ఇంట్లో అంతా నా చదువు మీదే ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. బుద్ధిమంతుడిలా పుస్తకాల్లోకి తలదూర్చక తప్పలేదు. అయినా ఉద్యమ కార్యక్రమాల్లో పాల్గొంటూనే ఉండేవాళ్లం. తెల్లవారుజామునే లేచి పోస్టర్స్ అంటించేవాళ్లం. ఈలోగా పి.యు.సి పూర్తయింది.

1944 అనుకుంటాను... రిజర్వేషన్ చట్టం అమల్లోకి వచ్చింది. అప్పట్లో మన రాష్ట్రంలో ఇంజనీరింగ్ కాలేజీ లేదు. స్పోర్ట్స్ కోటా కింద చెన్నైలోని గిండి కాలేజీకి అప్లయి చేశాను. మెరిట్ ఉన్నా రిజర్వేషన్స్ వల్ల సీటు రాలేదు. వెనక్కి వచ్చి బందరు హిందూ కాలేజీలో బి.ఎ.లో చేరాను. కానీ అంతకు ముందే నా చిన్ననాటి స్నేహితుడు, సహచరుడు పద్మనాభయ్య వైజాగ్ మెడికల్ కాలేజీలో నాతో దరఖాస్తు పెట్టించాడు. సీటు వచ్చింది. చేరాలా వద్దా అన్న సందిగ్ధం. మెడిసిన్‌లో చేరాలన్న ఉత్సాహం నాకూ లేదు. ఇంట్లో ఎలాగూ ఒప్పుకోరు. కానీ నా ఆప్త మిత్రుడు పద్మనాభయ్య ఊరుకోలేదు. 'మనం అనుకున్నవన్నీ జరగాలని లేదు. అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. నువ్వు ఓ ఇంజనీరుగా కన్నా డాక్టర్‌గానే బాగా రాణించగలవేమో...' అంటూ నన్ను వైద్యరంగం వైపు మళ్లించాడు. ఫీజు 425 రూపాయలు. ఎలాగైతేనేం అది పోగుచేసి కట్టి మెడికల్ విద్యార్థి ననిపించుకున్నాను. చదువును నిర్లక్ష్యం చేయకుండానే స్టూడెంట్ కాంగ్రెస్ లీడర్‌గా చురుగ్గా పని చేసేవాణ్ణి. కాలేజీలో చేరిన తరువాత అమెరికా వెళ్లి ఉన్నత చదువులు చదవాలన్న కోరిక మాత్రం బలంగా ఉండేది. మెడిసిన్ చదువుతుండగానే నాకు పెళ్లయింది.

హౌస్‌సర్జన్సీ పూర్తయింది. అదే సమయంలో 'ఇండియన్ మెడికల్ అసోసియేషన్' నుంచి ప్రకటన వెలువడింది. అమెరికాలో రెసిడెన్సీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానించారు. సర్జన్ కావాలన్న కోరిక బాగా ఉండేది. కానీ నాకందులో సీటు రాలేదు. రేడియాలజీ, డెర్మటాలజీల్లో అవకాశం వచ్చింది. నిరాశ... మళ్లీ సర్దుకుపోక తప్పలేదు. రేడియాలజీ తీసుకున్నాను. మొత్తంమీద ఆ విధంగా ఆంధ్రప్రదేశ్ నుంచి అమెరికా గడ్డ మీద కాలు పెట్టాను. కానీ అక్కడ అడుగడుగునా అవరోధాలే. రెసిడెన్సీ డాక్టర్‌గా మేం పనిచేసే బ్రాంక్స్ హాస్పిటల్ చాలా చిన్నది. వేయి పడకలున్న వైజాగ్ కింగ్‌జార్జి హాస్పిటల్ దానికన్నా ఎంతో మేలు. తరువాత





న్యూయార్క్ యూనివర్శిటీకి అప్లయి చేసి పోస్ట్ గ్రాడ్యుయేట్‌గా పనిచేస్తూ అది పూర్తిచేశాను. మొదట్లో అక్కడ ఎవరూ నన్ను పెద్దగా పట్టించుకోలేదు. యూని వర్శిటీలో క్విజ్ ప్రోగ్రాములు జరుగుతుండేవి. అందులో ఫస్ట్ రావడంతో కాస్త గుర్తింపు వచ్చింది. చదువు పూర్తయింది. వెంటనే ఉద్యోగం రాలేదు. అమెరికన్ బోర్డ్ ఆఫ్ రేడియాలజీలో సర్టిఫికెట్ కోర్సు చేశాను. ఎట్టకేలకు బాల్టిమోర్‌లో ఉద్యోగం వచ్చింది. కాస్త గాలి పీల్చుకున్నాను. నా భార్య లక్ష్మిని తీసు కెళ్లాను. అప్పటికే మాకు ఓ పాప.

రెండేళ్లు అక్కడుండేసరికి తిరిగి భారత్ మీదికి గాలి మళ్లింది. ముఖ్యంగా అక్కడ జాతివివక్ష ఎక్కువగా ఉండేది. ఆ సమయంలోనే ఢిల్లీలోని ఎయిమ్స్ సంస్థ కోసం అమెరికాలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. రేడియాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఎంపికయ్యాను. స్వదేశానికి వచ్చేశాం. కానీ ఎయిమ్స్ పాలకమండలికీ సెలెక్షన్ కమిటీకీ ఏవో విభేదాలు. ఫలితం... నా ఎంపిక రద్దయింది. దేశంలోని అన్ని యూనివర్శిటీలకూ దరఖాస్తు పెట్టాను. మన రాష్ట్రంలోనూ చుక్కెదురే... అడ్డంకులు నాకు మొదటినుంచీ అలవాటే కదా! అమెరికాలో నేను చేసిన రేడియాలజీ సర్టిఫికెట్‌ను గానీ పోస్టు గ్రాడ్యుయేషన్‌నుగానీ ఎవరూ పట్టించు కోలేదు. ఉద్యోగం దొరకలేదు. విసిగిపోయాను. ఉస్మానియా మెడికల్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా గౌరవ వేతనంపై చేరాను. నేను నేర్చుకున్న విజ్ఞానాన్ని విద్యార్థులకు పంచడంలో ఎంతో సంతృప్తి లభించింది. అలాగని పాఠాలు చెబుతూ నేను ఖాళీగా కూర్చోలేదు. నేనూ చదువుకున్నాను. ఎనిమిది డిగ్రీలు సొంతం చేసుకున్నాను. అలా అసిస్టెంట్ ప్రొఫెసర్, రేడియాలజిస్ట్‌గా ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌లో 1962 వరకూ పనిచేశాను.

1963లో ప్రొఫెసర్‌గా ప్రమోషన్ వచ్చింది. తరువాత నన్ను బాగా కదిలించిన సంఘటన. ప్రాంతీయ వివాదాల కారణంగా ఎవరో మా ద్రాక్ష తోటను నాశనం చేయటం... టోలీచౌక్‌లోని మా ఇంటికి నిప్పంటించటం... అవి నన్ను తీవ్రంగా కలచి వేశాయి. మళ్లీ అమెరికా ప్రయాణమయ్యాను. 1970 నుంచి 85 వరకూ అక్కడే ఉన్నాం.

ఎన్.టి.ఆర్. సర్జరీ కోసం అమెరికా వచ్చారు. అప్పుడు ఆయన కళ్లు తెరవగానే కనిపించిన డాక్టర్లంతా భారతీయులు... పైగా తెలుగువాళ్లే... దాంతో ఆయన 'మీరంతా ఇక్కడేం చేస్తున్నారు? మన దేశానికి తిరిగి రండి. అక్కడ చేయాల్సిన పనులు చాలా ఉన్నాయి,' అంటూ హ్యూస్టన్, చికాగో, న్యూయార్క్‌ల్లో సమా వేశాలు నిర్వహించారు. అప్పటికే సంపాదించింది ఇక చాలనీ స్వదేశానికి తిరిగి రావాలనీ ఇక్కడ వైద్య ప్రమాణాలు పెంచడానికి నా శాయశక్తులా కృషి చేయాలనీ అనుకుంటున్నాను. అందుకే నేను వెంటనే ఒప్పుకున్నాను. రామారావుగారు రాష్ట్రానికి తిరిగి వచ్చేసరికి రాజకీయ ప్రత్యర్థులు ఈ విషయానికి రకరకాల రంగులు పులిమారు.

ఈ చర్చలు, సమావేశాలు జరుగుకముందే తెలుగువారంతా కలిసేందుకు ఓ వేదిక కావాలన్న ఉద్దేశ్యంతో న్యూయార్క్‌లో తానాను ఏర్పాటుచేశాను. అదే సమయంలో 'నిమ్స్‌ను ఉన్నత ప్రమాణాలున్న వైద్య విజ్ఞానసంస్థగా తీర్చిదిద్దాలి' రమ్మని మళ్లీ ఎన్టీఆర్ కబురు చేశారు. వచ్చాను. నాకు చెప్పినవేమీ ఇక్కడ ఏర్పాటుచేయలేదు. రోజూ సెక్రటేరియట్‌కీ నిమ్స్ ఛారిటబుల్ ట్రస్టుకీ తిరిగేవాణ్ణి. కనీసం ఫోన్ కూడా లేదు. హాస్పిటల్ వాతావరణం ఏమాత్రం బాగో లేదు. అక్కడున్న అధికారులు, వైద్యులు సహకరించే

వారు కాదు. 'ముఖ్యమంత్రి ఆయన చుట్టాన్ని ఎవర్నో తీసుకువచ్చారు. ప్రభుత్వ హాస్పిటల్‌ను ప్రైవేటుపరం చేస్తున్నారు...' ఇలాంటి వ్యాఖ్యానాలు ఎన్నో వినాల్సి వచ్చింది. దాదాపు మూడు నెలలు... 1985 డిసెంబరులో ఇక్కడకు వస్తే 1986 మార్చి వరకూ ఇదే తంతు. నేను రోజూ వెళ్లి పాఠాలు మాత్రం చెప్పి వస్తుండేవాణ్ణి. చూసి చూసి చివరకు ఓరోజు 'నేను వెళుతున్నాను...' అని చెప్పాను. దాంతో సరిగ్గా వారానికి నాకు ఫైల్ తీసుకొచ్చి ఇచ్చారు.

నిమ్స్ బాధ్యతలు స్వీకరించిన తరువాత మే నెలలో యూజర్ ఛార్జీలు ప్రవేశపెట్టాం. 'కొత్త డైరెక్టరుగారు ప్రజలకిచ్చిన మేడే కానుక' అంటూ దినపత్రికలు బ్యానర్ హెడ్డింగ్‌లతో విమర్శించాయి. ఆటుపోట్లను ఎదుర్కోవడం నాకు కొత్తకాదు! నాలుగున్నరేళ్లలో నిమ్స్‌కు స్వయంప్రతిపత్తి రావాలన్నదే నా ముందున్న ఏకైక లక్ష్యం... డాక్టర్లు కావాలని ప్రకటన ఇచ్చాం. ఎవరూ ముందుకు రాలేదు. సోమరాజులాంటి కొద్దిమంది మాత్రం వచ్చి మాకు అండగా నిలిచారు. ఆధునిక పరికరాలు కొనడానికా డబ్బుల్లేవు. కానీ మెల్లగా ఒక్కొక్కరూ వచ్చి కలిశారు. మొదటి సంవత్సరంలోనే ఒకటిన్నర కోట్ల లాభం... 87కల్లా మొత్తం రిక్రూట్‌మెంట్ అయిపోయింది. కావలసినవన్నీ కొన్నాం. ఆ సమయంలోనే 'డబ్బులు తీసుకొని ఉద్యోగాలిస్తున్నారు. సాయంత్రానికి ముఖ్యమంత్రీ, డైరెక్టరూ డబ్బులు పంచుకుంటున్నారు' అని పత్రికలు రాశాయి. వేటినీ పట్టించుకోలేదు. మా పని మేం చేసుకుని వెళ్లాం. మొదటి ఓపెన్ హార్ట్ సర్జరీ నిమ్స్‌లోనే జరిగింది. తరువాత యూనివర్సిటీగా చేయాలనుకున్నాం. ముందు రామారావుగారు ససేమిరా అన్నారు. కానీ వెళ్లిపోతానన్న బెదిరింపు ఆయుధం నా దగ్గర ఉండనే ఉందిగా... వెంటనే ఒప్పుకున్నారు.

చెన్నారెడ్డిగారి హయాం వచ్చింది. పదవి ఊడింది. 'మళ్లీ అమెరికా వెళతాడులే' అని అంతా నవ్వుకున్నారు. నేను ఆ హేళనలూ, వెక్కిరింతలూ పట్టించుకోలేదు. మళ్లీ రామారావు అధికారంలోకి వచ్చారు. రాష్ట్ర ప్రభుత్వానికి సలహాదారుగా ఉండమన్నారు. ఏడాదిపాటు చేశాను. తరువాత చంద్రబాబు హయాం... నిమ్స్‌లో ప్రమాణాలు దిగజారుతున్నాయని సరైన డైరెక్టర్ కోసం వెతికారు. ఎవరూ దొరకకపోవడంతో నన్నే ఉండమన్నారు. క్రమశిక్షణగా ఉండమనడం, ట్యూషన్ ఫీజులు పెంచడం చాలామందికి రుచించలేదు. స్ట్రైక్‌లు... నానా గొడవ... అన్నీ భరించాను. నాకు నేనుగా ఈ పదవి కోరలేదు. పిలిచారు... వచ్చాను... నేను సక్రమంగా నిర్వహించాననే అనుకుంటున్నాను. రాజీనామా ఇచ్చాను. ఇప్పటికీ ప్రతిరోజూ నిమ్స్‌తోపాటు క్యాన్సర్ హాస్పిటల్, ఇతర కాలేజీలు, హాస్పిటల్స్‌లో పాఠాలు చెబుతున్నాను.

'ఉద్యోగ నిర్వహణలో ఉన్నప్పటికన్నా ఇప్పుడే మరీ బిజీ అయ్యార'ని మా ఆవిడ అంటుంటుంది. మొదట్నుంచీ టైమ్ ప్రకారం పనిచేయడం నాకు అలవాటే. మాకు ముగ్గురు పిల్లలు... ఒకబ్బాయి, ఇద్దరు అమ్మాయిలు. అబ్బాయి మా దగ్గరే ఉంటాడు. అమ్మాయిలు వాళ్ల పిల్లలు, మనవలు... అంతా యు.ఎస్.లోనే ఉన్నారు. నాకు మునిమనవలూ ఉన్నారు. వృద్ధాప్యం అనేది వయసుకే అని మనసుకు కాదని నేను నమ్ముతాను. ఆరోగ్యంగా ఉన్నంతకాలం వైద్యవృత్తికి నేను చేయగలిగిన సేవలు చేస్తూనే ఉంటాను. ఈరోజున వైద్యవిజ్ఞానంలో మన నగరం ఎంతో ముందుంది. అమెరికాలో కూడా ఇంతకన్నా ఉత్తమ ప్రమాణాలున్న పరీక్షా కేంద్రాలు, చికిత్సాలయాలు లేవు. అనుకోకుండా నేను ఈ వృత్తిలో అడుగుపెట్టినా ఈనాడూ ఏనాడూ... ఇదే నా సర్వస్వం.

*తెలుగునాడి, నవంబర్ 2004 సౌజన్యంతో*



# Roots of TANA

**Prof. Kakarla Subbarao**
*1st President of TANA*



My memory is supposed to be great, but it has been becoming short of late. Since 1970's telugus have arrived in USA as students as well as professionals. This is due to liberalization of the rules of immigration during the regime of President JF Kennedy. While I was doing my post graduation in Radiology in early 1950's in NewYork city hardly there were a dozen of families and another dozen of students. Today thousands of students and thousands of professionals have settled in different states of USA. They are doing quite well professionally and economically.

Noting the size of Telugu families in various cities each one started an association with a view to bring them all together and discuss various issues confronting them. They were missing Telugu cultural activities which they used to participate and enjoy back home. Thus a Telugu Literary and Cultural Association (TLCA) was formed in New York. More or less simultaneously Telugu association were formed in Washington, Detroit, Chicago, San Francisco and Toranto in Canada. Exchange of teams mostly of entertainment had taken place, thus impro-ving intrastate relations. In 1977 myself and Mr.Ravindranath Guthikonda of NewJersey mooted the idea of forming an umbrella organisation, so that unity and collective ideas can be improved. We formed a committee with the cooperation of existing TLCA President and executive members. This included Dr.BS Reddy, Subhashini, Nehru, Tirumalarao etc., We have decided to conduct a convention of Telugus in USA and Canada on July 4th weekend of 1977.

This 2 days affair included dance and drama competitions, discussions on Telugu schools and other issues. This convention took place in a public school in Queens, NewYork city. More than 300 delegates have come together from various places. Infact, we denied admission to on the spot registrants due to constraints of accommodation of venue and food arrangements. Most of the delegates were accommodated at the homes of friends, relatives and executive committee members. Mr. Annarao the executive officer of Tirumala Tirupathi Devasthanams was the Chief Guest. He was impressed with the cultural events and hailed "kolatam" displayed by young girls as the best as he has witnessed many in Andhra Pradesh. The tasty food prepared by our ladies was enjoyed and appreciated by all the delegates and guests it included Pulihora, Gongura chutney, Vankaya vepudu and Potato Aavakaya. The second day was allotted to discuss about the present and future of Telugus in North America. It was unanimously proposed to form a

country wide Telugu association. I was the founder President and Ravindernath was the secretary. The members included Madhava Rao from Detroit, Tirupathayya from Chicago, Vadlamudi Sri Krishna from Maryland, Durva-sula Sastry from San Francisco, Tummala Basavayya from Toranto, Canada and others.

Subsequently all of us met in Detroit with a formation of a constitution committee. This committee has done a tremendous job including several by laws. This was registered in 1978 in Maryland as a non profit organisation. The vision is to have connectivity with Andhra Pradesh in the fields of Arts, Culture, Education etc., and to promote Telugu language, visual and performing arts and to bring awareness about Telugu traditions, dress and language among younger generation as well as to integrate with American Society. Several proposals were put up to name the umbrella organisation and finally it was agreed upon to name it as Telugu Association of North America (TANA) and to convene biannual gatherings in various cities. The finances depended on the income of the various members and the average was 35-40,000 Dollars a year. Hence, it was conducted in schools and community halls. Today the incomes have increased and hence they are conducting in 5star hotels. The first TANA conference was held in Detroit and convenor was Dr. Madhava Rao Tummala. The rest is current history.

# వరాన్వేషణ

**కాకర్ల సుబ్బారావు,** జమైకా ఎస్టేట్స్, న్యూయార్క్

ఇరువదేండ్లును నిండెను యీడు వచ్చె
పిన్న వయసేమి కాదులే పెండ్లి కంచు
మోత పెట్టగ రోరోజు మాత యింట్లో
మొదలుపెట్టితి సద్వరు వెదకు కొరకు.

మేనరికమున్న ఆది ఎంతో మిన్నకాదు
ఇల్లరికమన్న మదికెంతొ ఏహ్య మగును
బందుగుల వియ్యమందుట పాడిగాదు
దేశ దేశాల వరునికై ద్రిమ్మనుంటి.

వైద్యవేత్త యౌగాని నైవేద్యమడిగె
గ్రీనుకార్డును పొందెడి ప్లానుకొరకు
న్యాయవాదియౌ నతడభిప్రాయ మడిగె
వెదకి వేసారి పోయితి తుదకు నేను.

పొడవు సొగసును మంచియు పుష్కలంబు
పళ్లవరుసను గాంచగా కళ్లుకుట్టు
ఉంగరంబుల జుట్టును రంగు జూచి
బ్లాకువాడంచు రానగు బ్లాకు మార్కు.

జుట్టు కత్తెర వేయును పాంటు తొడుగు
గీత సంగీత వాఙ్మయ మింత రాదు
తెలుగు యాసగ మాటాడు తీరుజూచి
కన్య వలదని తెలి పెను మాన్యుడొకడు.

కలిసి రాకున్న కళ్యాణ ఘడియ సరిగ
పురుష యత్నములన్నియు పూజ్యమౌను
మనువు కుదురును స్వర్గాన ననువుగాను
పరువు లెత్తిన బాధలు పారిపోవు.

కాల కర్మములన్నియు కలిసిరాగ
కలిసికొంటిరి ఎటులనో తెలియరాక
వచ్చె యింటికి పెండ్లాడి వధువువరులు
తల్లిదండ్రుల మిరువురు తెల్లబోవ!

దృష్టి కనలేనిదాని నదృష్ట మండ్రు
ఊహ కందని దాని ననూహ్య మండ్రు
బొగ్గు నందున వజ్రము దాగునండ్రు
ఎదుట నగపడు మంచిని యీసడింత్రు.

తెల్లవాడిని నమ్మిన తేలికౌను
తీరు దారులు లేనట్టి తెలుపదేల
సద్గుణంబులు కొరవైన రంగదేల
ఎపుడు డైవోర్సునిచ్చునో ఎవరి కెరుక

అచ్చ తెలుగువాడంచును ఆదరించి
కులము గోత్రము నెరిగిన కుర్రనొకని
కదిపి చూడగ నెంతయో కట్నమడిగె
మారె జగమెల్ల మనసులే మారలేదు.

యూనివర్సిటీ ఫస్టని యోగ్యుడంచు
ముక్కు కోటేరు తీరని మురుసుకొంచు
పొడవు ఆరడుగులనుచు పొంగిపోవ
పెండ్లి ఖర్చుల కోసము బేరమాడె.

వంట వార్పులు తెలియని వరుడు
వలదు చెత్త బుట్టల నెత్తని భర్త వలదు
తెలుగు సినిమాలు చూచేటి తెలివి వలదు
దేవుడోయంచు తపియించు దీనుడొద్దు

Vemuri S Murthy, *MD*

# Heart Health: Focus Indians and Indian Immigrants

## *Strategies & Collaborations for Better Outcomes*

Heart disease is the number one Global Health problam. South Asians are at a fourtimes greater risk of heart disease than their western counter-parts and have a greater chance of having a heart attack before 50 years of age. Heart attacks strike South Asian men and women at younger ages, and as a result, both morbidity and mortality are higher among them compared to any other ethnic group. They tend to develop heart disease ten years earlier than other groups.

Almost one in three in this group may die from heart disease before 65 years of age. In India, heart disease remains the number one cause of death. Common risk factors are smoking and a diet high in sugar, salt, refined grains, and fat. A large number of South Asians appear to have 'insulin resistance' a condi-tion in which the body does not utilize insulin ef ficiently, resulting in Diabetes, which leads to a significant number of heartrelated prob-lems. Lack of adequate exercise, stress, and genetic predis position are also contri-buting factors. Body Mass Index (BMI), a measure that determines if a person's weight is healthy, often falls into the skinny fat" category in South Asians, who may have an acceptable BMI, but carry more of their weight in their abdomen. The fat surrounding their internal organs (visceral fat) increases the risk of having a serious heart attack. More than one-third of South Asian men and about 17% of South Asian women have "Metabolic Syndrome" with high blood pressure, high blood sugar levels, excess fat around the waist and abnormal choles-terol levels that increase Heart Disease risk, Stroke, and Diabetes.



*Dr. Vemuri S. Murthy, an Adjunct Faculty in the Department of Emergency Medicine, The University of Illinois College of Medicine, Chicago, and visiting professor in India, is an advocate of Resusci-tation education, training and research in the USA and India. His current work involves Cardiac Arrest Registries and Cardiac Health-promoting projects with Indo-US collaborations*

The triglyceride levels tend to be higher with lower levels of HDLgood choleste-rol. South Asians also tend to have smaller luminal dia-meters of the coronary (heart) arteries and higher grade obstructions of multiple vessels that can lead to the death" of parts of heart muscle during a "Heart Attack". "Cardiac Arrest" is when the heart stops beating due to any underlying condition or cause. Some 350,000 cases occur each year outside of a hospital in the United States and the survival rate is less than 12 percent.

Immediate Bystander CPR (Cardiopul-monary Resuscitation) can double or triple

the chances of their survival. There is insufficient data on the prevalence of Sudden Cardiac Arrest among South Asians living in the United States or Indians in India. Given the fact that South Asians tend to have more heart problems, it is presumed that the incidence of Sudden Cardiac Arrests might be higher in them compared to the general population in the United States.

It is evidence-based information that women, in general, have a different pattern of heart symptoms and seek emergency medical help less often than men, and may receive less treatment for the same condition in both primary care and secondary prevention. In an observational study of Out-of-Hospital Cardiac arrests (OHCA) reported in Indian print media, published recently (2020) in the Journal of Indian College of Cardiology, the important role of mass media was recognized in raising public awareness of cardiac arrests and encour aging bystander CPR help to improve outcomes. (The author is a co-author of this study)

To collect available information on OHCA in India, a pilot project called WACAR (Warangal Area Outof-Hospital Cardiac Arrest Registry) was initiated during January-December 2018 to understand OHCA in a regional setting in the state of Telangana (The author is the CoInvestigator of the WACAR Study, which was published (2020) in the Indian Heart Journal). The study, which was based on an internationally accepted Utstein template, included 814 subjects of OHCA.

With the available collected data, results of the study showed that Heart disease with pre-existing conditions such as high blood pressure, diabetes, and tobacco addiction led to sudden cardiac arrests in a majority of cases. The study addressed the need for a reliable Cardiac Arrest Registry with accurate and detailed data of all OHCAs.

The data is essential to develop a comprehensive community cardiac care plan involving EMS (Emergency Medical Services), Bystander CPR, Public Access Defibrillators (devices to reverse dangerous heart rhythms), and faster access to emergency interventions in tertiary cardiac care hospitals. A recently completed project in India to improve outcomes after heart attacks is the "Heart Rescue India" project (20152020) in Bengaluru, Karnataka.

The University of Illinois College of Medicine and UI Health in partnership with Ramaiah Medical College and Hospital in Bengaluru initiated this groundbreaking program in India. The project was funded by the Medtronic Foundation. The purpose of this project was to reduce deaths due to sudden cardiac arrests and improve access and quality of care for heart attack patients in Bengaluru.

The program implemented interventions with successful outcomes across the three settings of cardiac care: (1) communities, (2) pre-hospital EMS, and (3) a network of hospitals within a 10-kilometer catchment area in Bengaluru. The project is a unique, comprehensive Indian Cardiac Care Model, tailored to the local community's needs, efficiently utilizing available resources and workforce. COVID19 Pandemic has slowed down the progress of global health initiatives. With the administration of the COVID-19 vaccine combined with robust international public health measures, it's possible to regain the lost momentum of these 'life-saving' programs.

The following recommendations will enhance the 'Heart Health' of a community: 1. Prevention: A. Increasing awareness through Community Education about Heart Disease, Stroke, Sudden Cardiac Arrests, High Blood Pressure, and Diabetes B. Targeted CPR-training Programs for Communities and High School Students 2. Early diagnosis: Community Health Screenings and Personal Counseling and 3. Timely interventions Mental health-promoting strategies with an individualized holistic approach need to be encouraged

In summary, it's critical to initiate 'Community Heart Health' programs with preventive strategies, retard the progression of heart disease with early diagnosis and individualized treatment plans, and implement measures to enhance neurological and other functional outcomes after sudden cardiac arrests. The latter involves providing immediate resuscitation help with high-quality bystander CPR, early defibrillation, and faster transportation to tertiary cardiac care hospitals.

Needless to say, a concerted effort is needed to achieve the goals by all involved stakeholders, Governmental and non Governmental, with individual participation

***Acknowledgement:*** *Terry Vanden Hoek, MD, Bellur S. Prabhakar, MSc, Ph.D. (University of Illinois College of Medicine, Chicago, Illinois, USA), Srinivas Ramaka, MD (Srinivasa Heart Center, Warangal, Telangana, India) and Aruna C. Ramesh, MD (Ramaiah Medical College & Hospital, Bengaluru, Karnataka, India) were actively involved in studies referred in the article.*



# Enjoy Araku Boomi Instant Coffee

- Arabica Beans from Araku Valley
- Award Winning Beans
- Quality Highly Ranked by Specialty Coffee Association
- No Chicory. 100% Pure Coffee
- Tastes like Filter Coffee

**Available at your local Indian stores.**

araku boomi instant coffee




wecare@boomicoffee.com
boomicoffee.com

మళ్ళీ

## పొలమారిన జ్ఞాపకాలు

# మైక్‌సెట్ గోపాళం


కాలవ దగ్గర వాడ్రేవు రత్నేశ్వర్రావుగారి ఇళ్లూ, స్థలాలు దాటి దిగువలోకెళ్తే మా వూరు పసలపూడి.

పాతకాలం నాటి ఆ పెద్ద సిమ్మెంటు షెడ్డు ముందు భాగంలో వెత్సా గోపాలరావుగారి కాఫీ హోటలు, వెనకాల కాకి వీర్రాజు ట్రక్కుల షెడ్డు. మధ్యలో గోపాళం రేడియో షాపు.

ఈమధ్యంటే పెళ్లిపందిళ్లకి మైకుసెట్లు బిగిస్తున్నాడుగానీ గోపాళం అసలు పని రేడియోలు రిపేరు చెయ్యడం.

ఏం చదువుకోని ఆ గోపాళం, ఏ గురువూ లేని గోపాళం ఎలాంటి రిపేరొచ్చిన రేడియోనన్నా సరే ఇలా ముట్టుకున్న వెంటనే ఫాల్టు పసిగట్టేసి పావుగంటలో రిపేరుజేసి పారేస్తాడు.

కానీ కోపం, చిరాకూ చాలా ఎక్కువ మనిషికి. 'రేడియో రిపేరయ్యింది,' అని ఇవ్వడం వరకే మన పని. 'బాగు చేసేవా? ఎప్పుడిస్తావు,' అంటా అడిగే దమ్ము ఎవడికీ లేదు వూళ్లో. అలాగ కాలగర్భంలో కల్సిపోయిన రేడియోలు చాలా ఉన్నాయతని షాపులో.



చలిపొద్దువేళ దాటేకా గవరయ్యగారి వెంకన్న, భూలక్కగారి బాసి, మంగళి డాక్టరుగారి జోజి, సోకు రెడ్డి, బుచ్చిరెడ్డీ, వీళ్లంతా ఆ షాపు ముందున్న అల్ల నేరేడు చెట్టు కిందకి జేరి మాటాడుకుంటుంటే లోప లెక్కడో చీకట్లో సిగరెట్టు కాల్చుకుంటా కూర్చుని రేడియో రిపేరు పన్లో వున్నాడు గోపాళం.

గవల్లపేటలోంచొచ్చినా బడుగు బసవ పున్నయ్య, "అయిపోయిందా నా రేడియో రిపేరూ?" అంటా అరిచేడు.

*

వెలగలోరి వీధిలోంచొచ్చినా ఆడోళ్లు గోపాళం గారిల్లున్న కోరి నాగయ్యగారి సందులోకొచ్చి తెల్సు గాబట్టి లోపలికెళ్లకుండా బయటే నిలబడిపోయి, "వెంగల చినసుబ్బయమ్మగారింట్లోంచొచ్చేం అక్కా... కేదారేశ్వరుడి నోములు," అన్నారు.

"అలాగలాగే," అంటా లోపలి చీకట్లోంచి సమా ధానం చెప్పినా గోపాళం భార్య సుబ్బలక్ష్మి, "బొట్టు గడపకి పెట్టేసెళ్లండమ్మా," అంది.

"అలాగేలప్పా," అనేసి ఆ గడపకి పెట్టెళ్తున్న ఆడోళ్లలో సరోజిని అనే ఒకావిడ, "మీకో సంగతి తెల్సా? సుబ్బలక్ష్మి అక్క... అంటా అంతా పిల్చుకునే ఈ గోపాళంగారి పెళ్లాన్ని ఈ వూళ్లో ఎవరూ చూళ్లే దంట. ఆఖరికి పక్కింటోళ్లు కూడా," అంది.

"అంత ఘోషా అన్నమాట," అనుకుంటా వీధి మలుపు తిరుగుతున్నారాళ్లు.

*

చాలా పెద్ద గొడవే అయ్యిందా బడుగు బసవ పున్నయ్యతో. చాలా ఆవేశంగా సైకిలెక్కి ఇంటికి భోజ నానికొచ్చిన గోపాళం చీకట్లో వున్న భార్య సుబ్బలక్ష్మి మీద చూపించేస్తున్నాడు కోపాన్ని.

తన పొలంలో పడిమేస్తున్న, పక్క పొలమోడి దున్నపోతుని చావగొట్టినట్టు దుడ్డుకఱ్ఱ తీసుకుని బాదినచోట బాదకుండా చావబాదుతుంటే ఒక దెబ్బ ఆ సుబ్బలక్ష్మి నెవరగంతకి తగలడంతో ఒకటే రక్తం.

దాంతో కఱ్ఱక్కడ పారేసి పెద్ద పెద్ద అడుగులేసు కుంటా వెళ్లిపోయేడు దొడ్లో వున్న నూతి దగ్గరకి.

ఏడుపు చప్పుడు బయటెవరికీ వినబడకుండా ఏడుస్తున్న సుబ్బలక్ష్మి కారిపోతున్నా నెవరగంత మీద రక్తం కట్టడ్డానికి రేకు డబ్బాలోంచి గుప్పెడు కాఫీ పొడుం తీసి అద్దుకుంది.

*

రోజూలాగే ఆ చలిపొద్దేళప్పుడు గోపాళం షాపు అరుగుమీద కొచ్చేసినా భూలక్కగారి బాసి, లోపలికి తొంగిచూస్తే ఇంకా రాలేదు మనిషి. దాంతో చుట్టూ వున్న జనంతో, "మీకీ కొత్త స్టోరీ తెల్సా... మన పొట్టి సుబ్బిరెడ్డిగారింట్లో కొత్తగా అద్దెకి దిగినా మలేరియా డిపార్ట్‌మెంట్లో నర్సు పేరు ఎస్తేరురాణి," అన్నాడు బాసి.

"ఏం చేసిందా ఎస్తేరురాణీ?" అన్నాడు సోకు రెడ్డి.

"కుర్మాపురం నించొచ్చిన ఆ ఎస్తేరురాణి కిరస్తానీ అంట..."

"కిరస్తానీ అయితే ఏంటీ, పాకీస్తానీ అయితే ఏంటి? అసలేం చేసిందో చెప్పరా బాబూ?" అంటా ఆ బుచ్చిరెడ్డి అరిచేటప్పటికి స్వరం బాగా తగ్గించిన బాసి, "ఆ ఎస్తేరురాణీ మన గోపాళం మీద మనసు పడిందంట," అన్నాడు.

నవ్వేసిన బుచ్చిరెడ్డి, "కన్నుగొడితే కిందపడి పోతాడనుకుంటుందేమో పాపం. మనోడు ఆ బాపతు కాదని తెల్దనుకుంటానా పాపకి," అన్నాడు.

"అసలుకొస్తే మనూళ్లో ఎంతమంది వలవేసేరు గోపాళానికి. అసలు పడితేగదా!"

"అవునూ చిన్నప్పట్నుంచీ చూస్తన్నాంగదా అస లేంటి మన గోపాళంగాడి కత?" అన్నాడు సోకు.

"కొత్తగా చెప్పుకునే కథేంటేహె ఆడంతే... అదో రకం."

"అంతే అంటే ఎలాగరా... ఇన్నేళ్లయినాగానీ మనోడు మారటంలేదు, ఆడి కోపం పోటంలేదు."

"ఏం మారాలీ ఏం పోవాలీ?"

"ఏంటంటే అదే... ఎంత కోపమొస్తే అంతా మన మీద గాకుండా ఇంటికెళ్లి ఆ చీకట్లో చతికిలబడుండే ఆ మాతల్లి మీద చూపిస్తాడు. ఎప్పుడేం చేస్తాడో తెలీదు.

ఒప్పుకున్న ఏ పనీ అన్న టైముకి చెయ్యడు. తనేమను కుంటే అదే... చూస్తున్న మనలాంటోళ్లమేవన్నా అడుగుదావంటే అడికున్న కోపం ముందూ, ఆ తెలివి తేటల ముందు మనవెందుకు సరిపోం..." అంటా ఆగేడా గవరయ్యగారి వెంకన్న.

"అసలేవన్నా మాటాడదామంటే మనతో కలిసే వన్నా మాటాడితే గదా? ఎప్పుడు జూడు ఉలుకూ పలుకూ లేకుండా, ఆ ఎదవ సిగరెట్టొకటి కాల్చు కుంటా ఏదో చేసుకుంటుంటాడు," అంటా ఇంకా ఏదో చెప్పబోతున్నా బూలక్కగారి బాసి సిగరెట్టు కాల్చుకుంటా సైకిలు దిగుతున్నా గోపాళాన్ని చూసి ఆగిపోయేడు.

*

మా పసలపూడి జనం ఎవడెలాగంటే నాకెందు గ్గానీ నాకు మట్టుకి చాలా మంచోడా మైకుసెట్టు గోపాళం.

ఎందుకంటే మా పక్కనే వున్న చోడవరం కరణం గారమ్మాయి మీద నేను రాసిన నా మొట్టమొదటి కథ రేడియోలో చదివే ఛాన్సొస్తే బస్సులో బెజవాడ రేడియో స్టేషన్ కెళ్లొచ్చేకా, ఫలానారోజు రాత్రి యువవాణిలో నా కథ వస్తుందని వూళ్లో కనిపించినోళ్లందరికీ చెప్పు కుంటా వచ్చేను. పసలపూడికి రాంపురానికీ మధ్యలో వున్న బంగళాతోటలో వుండే సునీలుకీ, దయానంద కుమారికి కూడా చెప్పొచ్చేను. అలా చెప్పుకుంటా పోతున్న జనాల వరసలో ఈ మైకుసెట్టు గోపాళం కూడా వున్నాడు.

ఆవేళ సాయంత్రం చాలా స్పీడుగా కాలవగట్టెక్కి రాంపురవెళ్లిపోతుంటే నన్ను పిల్చిన గోపాళం, "ఎప్పు డొస్తదిరా అది?" అన్నాడు.

"ఎల్లుండు మంగళవారం రాత్రికి," అన్నాను.

"అంటే మనూరి సంత రోజునన్నమాట," అన్నాడు.

"అవును," అన్నాను.

"ఎన్నింటికి?"

"రాత్రి ఎనిమిదిన్నరకి."

"ఎక్కడ వింటావు నువ్వు?"

"మా ఇంట్లో రేడియోలేదు గోపాళం. ఏ పంచా యితీ ఆఫీసు అరుగుమీదో వినాలి. హిప్పీ సుబ్బారెడ్డి ఆళ్లింటికి రమ్మన్నాడనుకో," అన్నాను.

తన షాపులోపలకెళ్లి ఖంగుమని మోగుతున్న చిన్ని పాత ట్రాన్సిస్టరొకటి తెచ్చి నాకిస్తా, "కొత్త బేటరీ లేసేను. ఆ టైముకి మీ నాన్న తెగతాగేసొచ్చి తొంగుం టాడు గాబట్టి మీ అమ్మతోపాటు కూర్చుని విను. ఇది మళ్లీ నా కివ్వక్కర్లేదొరేయ్. మరైతే ఇలాంటి కతలు చాలా రాసి చాలా వినాలి నేనిచ్చిన ఈ డొక్కు ట్రాన్సి స్టర్లో," అంటా సిగరెట్టెలిగించి, "మా ఇంట్లో ఆడోళ్లకి చలీజొరంరా," అంటా సైకిలేసుకునెళ్లిపోయేడు.

మరి నా ఆనందం ఇంతాఅంతా కాదు. నాక లాంటి బహుమతిచ్చినా గోపాలాన్నెలా మర్చిపోగల్ను? ఇదే ట్రాన్సిస్టర్ని నాతోపాటు మెడ్రాసు పట్టుకెళ్లిపోయి తర్వాతెప్పుడో నేను రాసిన రేడియో నాటకం చంద్ర కాంత శిల, కామెడీ నాటిక రెండు జెళ్లసీతా, కళ్లద్దాల బాబ్జీ- గోపాళమిచ్చిన ట్రాన్సిస్టర్లోనే విన్నాను.

*

ఇప్పుడంటే చిన్నదేవీ సెంటరైందిగానీ దానసలు పేరు వారణాశి బ్రహ్మయ్యగారి సెంటరు.

పోతంశెట్టి శ్రీరాములు, మిద్దే బుచ్చిరాజు, కోమలి అప్పారావు, నందుల తాత, అనపర్తి సత్తిరెడ్డి గారూ వీళ్లు- అసలిది దేవీ సెంటరవ్వడానికి పునాది రాళ్లీళ్లు.

మంగళి డాక్టరుగారి చిన్న (అసలు పేరు రామ కృష్ణ) గీసిన అమ్మవారి చిత్రపటం తీసుకొచ్చి నడిరోడ్డు మీదేసిన రేకుల షెడ్డులో అలంకారం చేసి, ఒళ్లు జల దరించేలా మంత్రాలూ వేదాలూ చదివే రామంగార్ని పూజారిగా పెట్టేవారు.

రాత్రుళ్లు చిన్నాచితకా ప్రోగ్రామ్సు, కుర్రోళ్లేసే పల్లె పడుచు, పూలరంగడూ లాంటి నాటకాలు, అన్నింటి కంటే ముఖ్యంగా సైకిలుషాపు పాపారావుగారి పెద్ద బ్బాయి చంటిబాబు పిఠాపురం టీముతో ఆడే రికా ర్డింగ్ డేన్సు. చివర్లో డేన్సు చేస్తా అతను చొక్కాలు చింపేసుకుంటుంటే జనంచేసే సందడి ఎప్పటికీ మర్చిపోలేం. సందకాడేమో ఊరేగింపులు, రాత్రుళ్లీ

ప్రోగ్రాములు జరిగినన్ని రోజులూ మా పసలపూడి వూళ్లో సందడే సందడి. ఆ టైములో వ్యవసాయం పన్లన్నీ అయిపోయి ఖాళీగా వున్న జనాలకి పండగ రోజులా తొమ్మిదిరోజులూ.

తెగ పేరెల్లిపోతున్న ఈ దేవీ సెంటర్ని చూసిన వూళ్లో డబ్బున్నోళ్లు (ముఖ్యంగా చింతావోరు) రాజేశ్వర స్వామి గుళ్లో ఇంకో దేవీ నవరాత్రుళ్లు మొదలెట్టేరు.

రెండింటికీ పోటీ పోనుపోను పెరిగిపోడంతో రెండు వర్గాలు కింద విడిపోయి మాటాడుకోడం కూడా మానేసేరు.

ఆ పెద్దదేవీ సెంటర్లో వాళ్లు బాగా డబ్బున్నోళ్లవడంతో బోల్డు డబ్బులు ఖర్చు పెట్టేసి తెనాలినించి చింతామణి వేషంలో చాలా ఫేమస్సయిన బుర్రా సుబ్రమణ్యశాస్త్రినీ, తణుకు షణ్ముఖ ఆంజనేయరాజు నాటకం. అలాగే కొంచెం పొడుగు కానీ దూరంన్నించి చూస్తే అచ్చం అక్కినేని నాగేశ్వర్రావులాగుండే పెనుగొండ నాగేశ్వర్రావు రికార్డింగు డేన్సూ- ఇలా ఒకటిగాదు రెండుగాదు ఆ పెద్ద దేవీ పందిరి ముందు చాలా చిన్నబోయేదీ మొదటి పందిరి. అసలా పెద్దోళ్ల పోటీకి తట్టుకోలేకపోతున్నారీ చిన్నదేవీ పందిరి జనం.

*


అంతుచిక్కని రోగంతో వంగిపోతా ఆ చీకటి గదిలో మంచంమీద తన్నుకుంటున్న భార్య సుబ్బ లక్ష్మిని చూస్తున్న గోపాళం, మేడపాటి నర్సిరెడ్డిగారి అరుగుమీద గదిలో వుండి వైద్యం చేసే మందుల అప్పన్న దగ్గరకి బయల్దేరుతుండగా ఎదురొచ్చేరీ దేవీపందిరి జనం.

వాళ్లని చూసి సైకిలు స్టాండేసిన గోపాళం కాలి పోయిన సిగరెట్టు పక్కకిసిరేసి మళ్లీ కొత్తది వెలిగిస్తా ఏంటన్నట్టు చూసేడు.

"ఏంటంటావేంటీ," అంటా జరుగుతున్నది చెప్పేరు.

ఆళ్లందర్నీ రోడ్డు మీద నిలబెట్టే, సిగరెట్టు మీద సిగరెట్టు కాలుస్తా, స్టాండేసిన సైకిలు సీటు మీద మోచెయ్యి ఆనుస్తా, "ఎప్పుడ్నుంచీ దేవీ నవరాత్రులు మొదలు?" అన్నాడు.

"ఎల్లుండినించే," అన్నారు.



"మనది కాదు ఆళ్లది?" అడిగేడు.

"ఆళ్లదీ ఎల్లుండి నించే."

"ఎల్లుండు మన పందిట్లో ప్రోగ్రామేంటీ?" అడిగేడు గోపాళం.

"దిమిలి పొడుగు మనిషి కామెడీ ప్రోగ్రాం."

"ఆళ్ల పెద్ద పందిట్లో?"

"అబ్బో! చాలా పెద్ద ప్రోగ్రాం. ఎప్పుడూ చింతామణి వేసే బుర్రాసుబ్రమణ్యశాస్త్రిగారితో ఈసారి సక్కుబాయి ఆడిస్తున్నారంట."

"అలాగా," అన్నా గోపాళం, "ఎల్లుండా దిమిలి పొడుగు మనిషిని రావొద్దని చెప్పండి," అన్నాడు.

"మనిషినిచ్చి అడ్వాన్సు పంపించేసేం."

"అది లాస్ట్రోజు పెట్టుకోండి."

"ఎల్లుండి మన పందిట్లో ఏంటి ప్రోగ్రాం?" అనే సరికి చాలా కోపంగా అరిచేసిన గోపాళం, "ఏంటో ఇప్పుడే చెప్పాలా?" అంటా స్టాండ్ తీసి తొక్కుకుంటా వెళ్లిపోయేడు.

*

"మీ అక్కకి పూటకో పొట్లం చప్పున పాలల్లో కలిపి పట్టించండ్రా!" అంటా ఆ బోదకాలు అప్పన్నిచ్చిన మందుల పొట్లాలు బామ్మర్ది వెంకట్రామారెడ్డికిచ్చి రాజమండ్రి బస్సెక్కినా మైక్‌సెట్ గోపాళం ఐదు గంటలకి స్టేషనుకొచ్చిన ఆ హౌరామెయిలెక్కి మద్రాసు బయల్దేరేడు.

*

ఆ పెద్ద పందిట్లో చింతావోరంతా కల్సి పక్కనే ఉన్న రామచంద్రపురం కిషోర్ టాకీస్ మేనేజర్ కాశీ గారితో మాటాడి ఆళ్ల ఎనౌన్స్‌మెంటు గూడురిక్షాని పందిట్లో వెయ్యబోతున్న మొదటి నాటకం కేన్వాసింగ్ కోసం రప్పించి ఈ వూళ్లోనే గాకుండా చుట్టుపక్క లూళ్లల్లో కూడా ఎనౌన్స్‌మెంటు చేయించడం మొదలెట్టేరు.


*

చాలా సామాన్లతో మద్రాసునించి దిగినా మైక్ సెట్ గోపాళం వాటన్నింటినీ లోపల పారేసి ఎలాగుం దంటా చీకట్లో వున్న సుబ్బలక్ష్మి దగ్గర కెళ్లేడు.

అటుపక్క రేపు ఆ పెద్ద దేవీ పందిట్లో వాళ్లకి పోటీగా వీళ్ల చిన్న పందిట్లో ప్రోగ్రాం, ఇటుపక్క భార్య అనారోగ్యం... తన లోపలి ఆలోచన్లు పక్కనున్నోళ్లెవరి తోనూ పంచుకునే అలవాటులేని గోపాళం సిగరెట్టు మీద సిగరెట్టు కాలుస్తా బామ్మరిది తెచ్చిన మందు బాటిలు ఓపెన్ చేసి చాలా గట్టిగానే ఆలోచిస్తున్నాడు.

*

దేవీ నవరాత్రులకి మొదటిరోజు ఆ పెద్దదేవీ పందిరినిండా కాదు, పసలపూడి వూర్నిండా మూగడి పోయి ఉన్నారా సక్కుబాయి నాటకానికొచ్చిన జనం. ఇంకో క్రేజీ న్యూసేంటంటే ఆమధ్య రిలీజైన పౌరాణికం సినిమాలో జమున వేసుకున్న డ్రెస్సు ఇవ్వేళ్టి నాటకంలో ఆ బుర్రా సుబ్రమణ్యశాస్త్రిగారేసు



కుంటన్నారంట. ఇంక చూస్కోవాలి మరి. ఆ సందడి లాగలాగని లేదు.

పాపం ఇటుపక్కజూస్తే ఆ చిన్నదేవీ పందిట్లో నరమానవుడన్నోడు లేడు.

తలెత్తి ఎవ్వరితోనూ ఏం మాటాడని ఆ గోపాళం రాంపురం నక్కినోరి బట్టల కొట్లోంచి తెచ్చిన ఆ తెల్ల గుడ్డని పందిరి బయట పాతేసిన సర్వీ కర్రలకి కడ్తుంటే చూస్తున్న ఆ నలుగురు జనానికీ అతనేం చేస్తున్నాడో అర్థం గాటంలేదు.

కట్టిన ఆ తెల్లగుడ్డకి పదడుగుల దూరంలో చిన్ని మిషన్లాంటిది బిగించడం పూర్తిచేసేకా దానిమీద గళ్ల దుప్పటి ఒకటి కప్పేసి ఇంటికెళ్లిపోయేడు.

చీకట్లో అరుగుమీద కూర్చున్నాడు. బామ్మరిది రామారెడ్డి పోస్తుంటే రెండు స్ట్రాంగు పెగ్గులు బిగించే టప్పటికి బాగా రాత్రయ్యింది. అక్కడ మొదలైన సక్కు బాయి నాటకం చూస్తున్న జనం తెగ వూగిపోతున్నారు.

పందిట్లోకొచ్చిన గోపాళం లైట్లన్నీ ఆర్పేయమనే టప్పటి ఆర్పేసేరు.

కటిక చీకటంటే, కటిక చీకటి.

మిషను ఆన్ చేసేటప్పటికి అది వెలిగి కట్టిన తెల్లగుడ్డ మీద కదుల్తున్న బొమ్మలు పడ్డాయి.

బొమ్మలు కాదు, ఆమధ్య రాపురం అన్నపూర్ణ థియేటర్లో హౌస్‌ఫుల్ కలెక్షన్లతో ఆడిన నేనంటే నేనే సినిమా. అందులో సూపర్ హిట్టయిన *గుంతలకిడి... గుంతలకిడి గుమ్మా...* సాంగు.

అంతే...

దెబ్బకి గగ్గోలు, ఒకటే హోరు.

ఫస్ట్ టైము సినేమాహాల్లో ఆడాల్సిన సినేమా పసలపూడిలో రోడ్డు మీద... నడిరోడ్డు మీద. ఆ సంగతి తెల్సిన జనం పాలోమంటా వచ్చేస్తున్నారు.

ఇంక చూస్కోవాలి.

ఆ చిన్నదేవీ పందిరి నిండా జనమే జనం.

ఇసకేస్తే రాలని జనం. వరదలప్పుడు కోటిపిల్లి గోదాట్లో జలంలాగ జనం.

*

మద్రాస్‌నించి కొనుక్కొచ్చిన ఆ బెల్ అండ్ హౌల్ 16MM ప్రొజెక్టర్లో అక్కడ్నించే తెచ్చిన *గండికోట*

*రహస్యం, రాజకోట రహస్యం, ప్రేమనగర్, గూఢచారి 116*- ఇలా రోజుకో సినిమా.

సందకాడ జూస్తే వెదురుబొంగుల్తోనూ, సర్వీ కర్రల్తోనూ కట్టిన ఏభై అడుగుల అమ్మవారి లైటింగ్ బొమ్మలు.

ఇంకా చిన్నదేవీ పందిట్లో పూనకం వచ్చినట్టు సందడి.

బుడగలూ, బూరాలూ, పిల్లలకోసం పీచు మిఠాయి దుకాణం, ఐస్‌ఫ్రూట్ సైకిళ్లూ, మంచమేసి అమ్మే సాలోళ్ల పప్పల దుకాణం...

సందడే సందడి.

*

ఇంక పెరిగిపోయినా రేడియో గోపాళం క్రేజు ఇలాగలాగని లేదు. ఊరికే హీరో అయిపోయేడు.

దేవాంగుల పేటలో నూలు నర్సింగారి విధవ కోడలు, తూరుప్పేటలో కురుపూడి సోమరాజు మొగుడ్నొదిలేసిన కూతురు, చింతావోరి వీధిలో సూరెడ్డి చిన్న మరదలు సంటమ్మ, ఇంకా మలేరియా డిపార్ట్‌మెంటు నర్సు ఎస్తేరురాణైతే కనిపించిన చోటల్లా ప్రాణాలు తోడేసేలాగ చూపులు.

కానీ...

తనని చూస్తున్న ఏ మనిషికేసీ తను చూడకుండా, తన సిగరెట్టు తను కాల్చుకుంటా, తన సైకిలు తను తొక్కుకుంటా పోతున్న గోపాళం 16 MM సినేమాల క్రేజు పెరిగిపోడంతో కాలవ కాడున్న తన షాపు మూసెయ్యాల్సొస్తుంది. ఇంక మైక్‌సెట్లు మేం తిప్పుకుంటావంటే గవల్ల కుర్రోళ్లకిచ్చేసేడు.

*

"మెట్టూరు మల్లుగుడ్డ కడ్తుంటే గాలికి తెగ ఊగిపోతా బుడగలొచ్చేస్తుంది," అన్నాడు గోపాళం.

"మరేం చెయ్యమంటావు?" అనడిగిన బూలక్కగారి బాసిని దగ్గరకి పిల్చి... "ద్రాక్షారం, దొడ్డం పేటా దాటేకా వచ్చే ఎర్ర పోతవరం వంతెన దిగి, ఎడం పక్కకి తిరిగితే అద్దంపల్లి వెళ్లే ఎర్రకంకర దారి కనిపిస్తది. అది పట్టుకుని ఆ వూరెళ్లు," అన్నాడు గోపాళం.

"ఆ వూళ్లో ఏముంది?" అన్నాడు గవరయ్యగారి వెంకన్న.

"ఆ ఊర్నిండా దుప్పట్లు నేసేవోళ్లే. వెళ్లి నాలుగు దళసరి తెల్లదుప్పట్లు కొనుక్కుని రండి. మన టైలర్ త్యాగరాజుగాడితో జాయింట్లేయించి ఆ తెర కట్టేద్దాం," అన్నాడు.

అతను చెప్పినా దుప్పట్లు మధ్యాహ్నానికల్లా తెచ్చేసి జాయింట్లేయించేసేరు.

తెర కట్టడానికి పాతించిన సర్వీకర్ర పైకెక్కిన ఆ మైక్‌సెట్టు గోపాళం, "బావా!" అంటా అరిచిన బామ్మరిది రామారెడ్డి కేక విని కిందికి చూసేడు.

"మా అక్క చచ్చిపోయింది బావా."

అంతే...

ఒక్క దూకుదూకి దగ్గరకొచ్చినా గోపాళం, "ఏంట్రా?" అన్నాడు.

"మా అక్క చచ్చిపోయింది బావా?"

"ఏంట్రా అంటన్నావు?"

"మంచం మీద అటూ ఇటూ కదుల్తానే నిన్ను కేకేసుకు రమ్మంది. రెండడుగులేసి వెనక్కి తిరిగి చూస్తే చచ్చిపోయుంది."

అంతే....

ఆ మాటకి కిందపడిపోవాల్సినా గోపాళం నిలదొక్కుకున్నాడెలాగో.

అది విన్న పసలపూడి జనం, ఆ తల్లి సుబ్బలక్ష్మి ముఖమెప్పుడూ చూసెరగని మా పసలపూడి జనం, ప్రాణాలు పోయిన ఆ మనిషిని ఆఖరి చూపన్నా చూద్దామనుకుంటా, ఒకటే ఏడుస్తా బయల్దేరతా దార్లో మాటాడుకుంటన్నారు. వాళ్ల వీధిలో వాళ్లకేగాదు వూళ్లో ఎవళ్లకే కష్టమొచ్చినా గుప్తదానాలు చేసేదంటావిడ. తనెవరికీ కనపడకపోయినా, తనెవర్నీ చూడకపోయినా అందరి పేర్లూ తనకి తెల్సంట. అందరి గురించీ తను ఆలోచించేదంట.

వచ్చిన జనాల్తో నిండిపోయి ఒకటే కిటకిటలాడిపోతుందా కోరి నాగయ్యగారి సందు.

ఆ మహాసాధ్వి చనిపోయేకా అనపర్తి వెళ్లిపోయిన ఆ మైక్‌సెట్టు గోపాళం మళ్లీ మా పసలపూడి రాలేదు.





* అన్వర్, ఆర్టిస్ట్


# చంద్ర గీసిన ఆడపిల్ల ఒయ్యారం ఆయన అక్షరం నయగారం

వీలు చేసుకుని ఒకసారి విశాలాంధ్ర బుక్ హౌస్‌కి వెళ్లండి. డా॥ పరుచూరి రాజారామ్‌గారి సిగ్మండ్ ఫ్రాయిడ్ 'జీవితం- కృషి' పుస్తకం అడిగి బోల్డన్ని రీ ప్రొడక్షన్లకు అరిగిపోయిన ఆ కవర్ బొమ్మని మనసుకు తీసుకోండి.

అదోరకం అద్భుతం. ఆ ఫాం, అ రూపారూప అపురూప నైరూప్యం ఇంకెక్కడా కానరాదు.

ఆ తరువాత ఆ దగ్గర్లో ఎక్కడైనా యండమూరి నవల థ్రిల్లర్‌ని కనిపెట్టండి దాని పాత కవర్ డిజైన్‌లో ఒక పెద్ద చేప నోట్లో కూరుకుపోయిన విధ్యాధరిని బయటకు లాగుతున్న అనుదీప్ వుంటాడు.

డార్క్ మెరూన్ బ్యాక్‌గ్రౌండ్ మీద పొడుగు చేతుల తెల్ల చొక్కాని ముంజేతులవరకు మడుచు కున్న ఆ మనిషి అనాటమి, ఆ చేతులపై వెంట్రుకల నూగు, వాడు వంగిన ఆ కాంపోజిషన్, ఆ టైటిల్... అదంతా కూడా ఒక మహాద్భుతం.




ఒక మధ్యాహ్నం బాగ్‌లింగంపల్లి లోని చంద్రగారి ఇంటికి నేనూ, ఆర్టిస్ట్ మోహన్‌గారు వెళ్లాం, నానా రచ్చచేసి డబుల్ డమ్మీ సైజుల్లో వున్న, ప్రపంచం కంటబడని చంద్రగారు వేసిన బొమ్మలు బయటకి లాగించాం.

రంగుపోసి రేఖ లాగిన బొమ్మలు. రేఖ గీసి రంగు నింపిన బొమ్మలు. చార్కోల్ చిత్రాలు, డ్రై పేస్టల్ పూసి గీసిన కవర్లు, హృదయాలను బద్దలు కొట్టడానికి నిండుగా గుండెలు పూనిన నగ్ననాయికలు, చిత్రాతి విచిత్ర కొలాజ్‌లు....

ఆ మాయాజాలపు చంద్రలోకంలోంచి మౌనంగా బయటకు నడుస్తూ నేను, 'ఒక్క డజను సంవత్సరాలు దూరంగా ఎక్కడికయినా పారిపోయి బొమ్మలపై బొమ్మలు గీయాలనుంది, చంద్రగారంత,' అంటే, దానికి మోహన్‌గారు, 'నాకూ అలాగే వుందబ్బా! అయితే నేను కొద్దిగా సీనియర్ని కాబట్టి అయిదేళ్లు మాత్రమే పారిపోతా,' అన్నాడు.

అయినా ఇద్దరి విషాదం తక్కెడలో వేస్తే సమానంగా తూగింది.

మీరు ఎప్పుడైనా రాంనగర్‌లో 'రచన' పత్రిక ఆఫీస్‌కు వెళ్లారా? కార్యాలయం గోడపై సినలైన చంద్ర మాత్రమే గీయగలిగిన అబ్‌స్ట్రాక్ట్ అద్భుతం ఒకటుంటుంది.

నిజానికి ఒకటి జరగాల్సింది, కనీసం ముప్పై నలభయ్యేళ్ల క్రితం లేదా ఇంకాముందే అది జరిగుంటే, చంద్రగారు కనుక బాపూని ఆవహించుకోడం ఆహ్వానించక






పోతే. నావంటివాడు, మీలాంటివారు ప్రపంచం ఏ మూలకెళ్లినా అయాం ఫ్రం ది లాండ్ ఆఫ్ చంద్ర అని గర్వంగా మనల్ని మనం పరిచయం మొదలుపెట్టు కోవాల్సినది.

అది బాపు బొమ్మల మాయా మోహమో? పాపులర్ ఆర్ట్ తెచ్చే పేరు జాలమో? అందులో కూరుకు పోయిన మనుషుల్లో ఒకరిగా చంద్ర కూడా ఇరుక్కుపోయారు. మరిక బయటకురానంతగా ఆ ఇంకు జ్వాలల్లో తననుతానే దహించు కున్నారు.

అచ్చంగా, ఆత్మ సాక్షిగా చెప్పుకోవాలంటే మనకు తెలుగులో ఉన్న అద్భుత ఇలస్ట్రేటర్లు అయిదారుగురే అందులోనూ చంద్ర రేఖ, రంగు అత్యంత ప్రత్యేకం. ఏమబ్బా? ఆ వ్వెరి వ్వెరి స్పెషల్ అంటే ఆయన కుంచె గీత కాని, కలం రేఖ కానీ సాలిడ్ అన్నమాట. అంత బలమైన రేఖ చంద్రగారిది.

ఆ కుంచె లాగిన రేఖ ఇంకులో ముంచినట్లుగా ఉండదు, తారులో ముంచి చిక్కని తీగ లాగిన రీతిన ఉంటుంది.


ఆయన లైన్. ఆ చిక్కని నలుపుగీతల్లో దిద్దు కున్న ఇలస్ట్రేషన్‌లోని ఆ అబ్బాయిలు, ఆ అమ్మా యిలు వారి పూలపూల చీరలు, పొడవాటి ఆ చేతి వేళ్లు, ఆకాశాన బారులు బారులుగా పక్షులు, ముక్కలై పోయిన హృదయం నుంచి రాలిపోతున్న మరిన్ని హృదయాలుగా కవిత్వం బొమ్మలు, చివరికి సులువు గా గీసి పడేస్తారనుకునే కార్టూన్ బొమ్మల్లో కూడా కవ్వించి, లవ్వించి నిండా ముంచేసే అమ్మాయిల బొమ్మాయిలు.


ఆ బొమ్మాయిల ముక్కులకు ఉరి తగిలించు కుని ఆ అమ్మాయిల కళ్లల్లోకి ములిగి చనిపోదామను కున్న అబ్బాయిలు... ఒకటా! వెయ్యా! ఏమని పొగడు దుమే యికనిను ఆమని సొబగుల... అని అన్నమయ్య అంతగా పాట కట్టింది చంద్ర బొమ్మ మాయలో పడిపోయే.


అంతేనా వాత్సాయనుడు కూడా సూత్రాలుగా దిద్దలేకపోయిన భంగిమల్ని చంద్ర కుంచె కనిపెట్టింది. తెలుగు అనాటమిని మర్యాదగా చీర వలిచి పాఠకు లకు విందు ఆరబోసింది.

డిటెక్టివ్ నారద సినిమా సంపాదించండి. ఫోటో స్టూడియో సెట్‌లో గోడలమీద నిండి వున్న లైఫ్ సైజ్ చంద్ర బొమ్మల కోసం పాజ్ చెయ్యండి. పేము కుర్చీ బెత్తాల మధ్యలోంచి కనబడుతున్న కాంపోజిషన్ విల్లుగా వంగి వున్న అమ్మాయిని వాటేసుకున్న పురుషుడు ఆ వేగానికి అదిరిపోయి బెదిరిపోయిన ఆ అమ్మాయి లేడి కన్నులు. తలుచుకుంటుంటే! దేవుడా కణ్ణు రెండు కణ్ణు అనే మళయాల పాటని తెలుగు











మాటల్లో వింటున్నట్టుగానే ఉంటుంది.

మంచుపల్లకి సినిమాలో చిరంజీవి యాక్ట్ చేసినవన్నీ చంద్ర బొమ్మలే. భావయుక్తంగా బోల్డన్ని డ్రాయింగులు. తలుచుకున్నకొద్దీ బోల్డంత బెంగలు. సినిమా షూటింగ్ పూర్తి కాగానే బొమ్మల కాగితాలన్నీ మడత పెట్టేసి పాత కాగితాల జాబితాలో కలిపేసి తూకపు రూపాయిలకి అమ్మేసి ఉంటారు కదా!

36-24-36 గణితం పట్టిన కుంచె దిద్దిన గోడ మీద అందాలకి తెల్ల వెల్ల తగిలించి మనల్ని మనమే కాదు గోడనీ సంస్కారవంతం చేసే ఉంటాం, అవునా?

అయ్యో మళ్లీ బెంగ. అది వట్టి గోడ కాదురా బాబు నిండా కళాకండ. నేలను కొనేవాడు ఉన్నాడు కానీ గోడని కొన్న బాపతులు ఎక్కడా? అంతేనా? మరి చంద్ర అక్షరాలు.

చంద్ర గీసిన ఆడపిల్ల నడుముకు ఎన్ని వయ్యారాలో అంతకన్నా మించి నయగారాలు పోయింది చంద్ర అక్షరం. తెలుగు అక్షరాన్ని ఇన్ని రకాలుగా వ్రాయవచ్చా అని కలిగ్రఫి శాస్త్రం కూడా అనుమానాస్పదం అయ్యేంతగా తెలుగు కథ, కవిత, కవర్ల మీద కుప్పించి ఎగసిన కాంతి చంద్ర మునివేళ్ల మీద మెరిసిన అక్షరంది.



ఆయన రంగులూ అంతే, తెరిప పడకుండా, అనగా తెలుగులో ప్యాచ్ పడకుండా అంటారే అలా రంగు దిద్దడం చంద్ర స్పెషాలిటి. కేమిల్ ట్రాన్స్‌పరెంట్ రంగుల్లో, బ్రిల్ రంగులు మేళవించి వాటికి కాస్త పోస్టర్ రంగులు కలిపి అటు పారదర్శకం కాక ఇటు ఒపెక్ కాకుండా పూసేవాడు. దానిని చూసేవాడు చిత్రకారుడు అయితే వాడి మతి ఎంత పోవాలో అంత మాత్రం పోయేట్టుగా చేసే వర్ణ సమ్మేళనం చంద్రది.

అటు ఆ అతి చక్కని అనాటమీని చూడాలా? ఆ పైన వ్రాసిన అక్షరాల పొందికని చూడాలా? ఈ బొమ్మ మీద పూసి ఆరేసిన లావణ్య కాంతిని చూడాలా? అదంతా కాదని చంద్ర చెప్పే సినిమాల, నాటకాల, సాహిత్యపు కబుర్లని వినాలా.

రెండు కన్నులు, రెండు చెవులు, ఒక హృదయం పట్టుకుని వెడితే సరిపోని మానవుడు అతను. చంద్ర అందరు కళాకారుల్లాంటి కళాకారుడు కాడు. అందరు మనుషుల్లాంటి మనిషి కాడు. ఈరోజు ఒక అద్భుతమైన చిత్రకారుడు, ఒక అత్యద్భుతమైన మనిషి ఇద్దరూ సెలవని వెళ్లిపోయారు.

ఈ తెలుగుభూమి మీద చిత్రకళ, సాహిత్యం అనే విషయాల మధ్య వసించిన ఆయన ఇక చాల్లే అనుకున్నారు. ఇక సెలవు అనుకున్నారు. ఆయన వాడిన కలాలు, కుంచెలు, కాగితాలని, మనల్ని వదిలేసి వెళ్లి చంద్ర లోకం చేరారు.

ఈ కుంచెల్ని, కాగితాలని ఏం చేసుకోవాలో మనకు తెలీదు, తాము ఇంకేం కావాలో పాపం వాటికీ తెలీదు. తెలుగుపత్రిక చిత్రకళ మరోసారి అనాధయ్యింది. తెలుగు బొమ్మల అమ్మాయి పూర్తిగా కన్ను మూసింది.

బిబిసి సౌజన్యంతో

www.digitaltimes.co

# What's Next For You?



**Leverage Our Digital Marketing Expertise for Your Business Evolution With The times**

- Content Marketing
- Position 0 & Next Gen SEO
- Lead Gen to Door Knocks
- E-commerce Multiplication

Google Partner | facebook for business | Microsoft Gold Partner

DIGITAL TIMES

Encinitas, USA; Hyderabad & Bangalore, India | hello@digitaltimes.co

**+91 98480 16666 +1 424-253-0800**

* మన్నం సింధుమాధురి

కథ

# కొట్రవ్వ

“రేపు మనూరిలో పెంటె కట్టిన గొర్రెల గుంపుని పంచుతున్నారంట. పంచాయితీ ఉంది. ఆందరం పెందలకాడ కట్టి దగ్గరికి పోవాలి. నలుగు రన్న దమ్ముల్లూ అన్ని గొర్రెల్ని, గుర్రాల్ని, కోళ్లని, కుక్కల్ని పంచుకుంటారంట. కొట్రవ్వ మొగుడికి పచ్చవాతం తగ్గిందంట. ఆడి మందని ఆడికి క్యాంపులో వాళ్లు ఇప్పిస్తారంట. ఇవీ సంగతులు బుజ్జమ్మా,” అని చెప్పాడు పాలేరు ఎంకోబు.



"ఎందుకు విడిపోతున్నారు. పెద్ద మంద కదా?" అన్నాను.

"అమ్మనడగండి చెప్పుద్ది," అన్నాడు, సావిట్లో ఎలిచి మీద చిక్కాలు లాగుతా.

మా ఊరికొచ్చే గొర్రెల మందలు, ఆ గొర్రెల వాళ్లంటే నాకు చాలా ఇష్టం. ఇక కొట్రవ్వ గొర్రెలు, మేకల మంద అంటే నేనాడింది ఆట, పాడింది పాట. సంక్రాంతికి పంటలు కొయ్యంగానే కొట్రవ్వ గొర్రెల మంద ఊళ్లోకి వస్తుంది. రావటం కూడా భలే అందంగా... ముందు ఓ పది గుర్రాలు, ఒకదాని వెంట ఒకటి బారులుగా, వాటిపైన వలలని సంచిలా వేలాడదీసి వాటిలో తెల్లగా తోమిన సీవెండి గిన్నెలు, తపేళాలు, కొన్ని బట్టలు, జొన్నలు, సజ్జలు, రాగులు; వెనక గుర్రాల మీద కూతురు, కొడుకు; వాటి వెనకాలే నడుచుకుంటా కొట్రవ్వ. మొగుడు మాత్రం తెల్లటి పంచెకట్టు, మరాఠా టోపీ, నల్లమీసాలు, నల్లటిరంగు తోలుతో గచ్చకాయలు మార్చి కుట్టిన కిర్రుచెప్పులు, చేతిలో అర్ధచంద్రాకారపు ఉక్కుముక్క గొడ్డలి, నుదుటి మీద బండారు (ఒకలాంటి పసుపు సిందూరం)తో హుందాగా నడిచి వస్తుంటే, ముందు నించి వెనక్కి వెళ్లి ఆవులు, గిత్తలు సరిగ్గా వరసలో వస్తన్నయ్యో లేదో అని చూసే కొట్రవ్వ మరాఠి నాయికలా ఉండేది.

"ఏదో సినిమాలో ఉన్నట్టు ఏడుగజాల ఇలకల్లు నేతచీర, సంకలో తెల్లముక్క మాసిక రవికె, ఎర్రటి తెల్ల అడ్డచారల కొంగుని తలమీదగా కప్పుకున్న మరాఠీ గోచీకట్టు, కాళ్లకి బండ కడియాలు, బొటన వేలుకు పెద్ద మామిడిపిందె చుట్టు, చేతులకి మట్టి గాజులు, ముక్కుకి పెదవిపైదాకా పడే పుడక, చెవులకి రేడియో బ్యాసరలు, చెవి పైన ఒంపులకి బుగిడీ కడ్డీలు, లంగా లేని గోచీకట్టు చీర, సన్నటి నడుం మీద నిలబడటానికి వెండి కడ్డీ వడ్డాణం, బొడ్డులో దోపుకున్న ఏడెనిమిది పొరల గుడ్డతో కుట్టిన వక్కాకు సంచి... ఆమె నడకకి ఆ సంచి లయబద్ధంగా ఊగేది. వెనక కొన్ని ఆడగుర్రాల మీద కోడిపెట్టలు, పుంజులు, గిన్నెకోళ్లు, పావురాల పంజరాలు, వలలు, గుడారాలు, కర్రలతో పండగలాగా వచ్చేవాళ్లు. చూడ్డానికే ఓ పదిహేను నిమిషాలు పట్టేది.

ముందుగా ఎవరు కోతకోస్తే ఆళ్ల చేలో కొంచెం బాగుచేసుకుని గుడారాలు లేపేవాళ్లు. ఆ డేరాలకి ఉట్లు కట్టి, ఓ జమ్మికర్ర నరికి చల్లగుంజలా పాతి పూజ చేసేది కొట్రవ్వ. దానికి రెండు తాళ్లు కట్టి వాటిలో చల్ల కవ్వం దూర్చి కింద రెండు చుట్టు కుదుళ్లు (కుండ దొర్లకుండా తాటాకు చుట్టలు) పెట్టి, దానిపైన పెరుగు వెన్న కలిపిన తపేళా ఉంచేది. ఆ తపేళాకి బండారు పెట్టి, సాంబ్రాణి ధూపం వేసేది. తరువాత మూడు కొండరాళ్లు పొయ్యిలా ఏర్పాటుచేసి, ఓ గుడ్డని నెయ్యిలో తడిపి, వాటి మధ్యలో ఉంచి, పైన చితుకులు వేసి భర్తని నిప్పు చెయ్యమనేది. అతను బొడ్లో దోపుకున్న చెకుముకి రాళ్ల సంచీ తీసి, ఒక రాయి మధ్యలో పత్తి పెట్టి రెండో రాయితో గట్టిగా కొట్టేవాడు. పత్తి మండగానే పొయ్యిలో వేసి అగ్ని దేవుడికి దణ్ణం పెట్టేది.

క్యాంపులో ఇంటింటికీ తిరిగి తాము వచ్చిన విషయం చెప్పి, తుమ్మచెట్లూ, రిజరు బీళ్లూ, చేలూ, చిగురు పత్తి గొర్రెలు యేయడానికి అడిగేది. ఎక్కువ తుమ్మచెట్లు ఉంటే రెండు మూడు మేకపిల్లల్ని డబ్బు కింద ఇచ్చేదానికి ఒప్పందం కుదిరేది. సాయంత్రం



*గుంటూరు జిల్లాలో పుట్టిన మన్నం సింధు మాధురి పెరిగింది మాత్రం కర్ణాటకలోని ఉళైనూరు క్యాంపులో. దాదాపు 30 కథలు రాశారు. ఆంధ్రజ్యోతి ఆదివారంలో 20 వారాల పాటు ఉళైనూరు క్యాంపు కథలు ధారావాహికంగా వచ్చాయి. గుంటూరులో 'కలాపి నేచురల్స్' పేరుతో సబ్బుల తయారీ పరిశ్రమ నిర్వహిస్తున్నారు.*


తమ్ముళ్లు ముగ్గురూ, కుక్కలతో గొర్రెలమందను అడవిలో మేపుకుంటా నిదానంగా గుడారాలు ఏసిన చోటకి చేరేవాళ్లు.

పొలం చుట్టూ రిజరు కర్రలు చెక్కి గుంజలు పాతి వాటికి అడ్డం నిలువు గళ్లలా కర్రలతో కట్టి, దానికి చుట్టూ రేగు, డొల్ల తుమ్మ (రాక్షసి/రావాసీ తుమ్మ) కంప కొట్టి, రెండు భాగాలు చేసి ఒకటి పెద్దవాటికీ ఒకటి పిల్లలకీ వదిలేవాళ్లు. రెండింటికీ బరువైన పచ్చి కర్రలతో తలుపులా అడ్డంపెట్టేవాళ్లు. అప్పుడు మందని లోనకి తోలేవాళ్లు. తెల్లవార్లూ పెంటికలు వేస్తే అవి ఒకపక్కగా పోగేసేవాళ్లు. పొద్దున్నే జీతగాళ్లు వెళ్లి చేనంతా చిమ్మేవాళ్లు. అది చేనుకి బలమైన ఎరువుగా మారేది.

ఇక నాకు గొర్రెల మంద వస్తే ఎంత ఆనందమో మా అమ్మకి అంత చిరాకు, ఎందుకంటే ఇంటిపట్టున ఉండనని. ఇక ఆ నెలరోజులూ ఎక్కువగా చేలోనే, వాళ్ల గుడారాల్లోనే. నాతోపాటు తమ్ముణ్ని కూడా తీసుకెళ్లేదాన్ని.

పొద్దున్నే ఇంకా చీకట్లు ఉండగానే కొట్రవ్వ మొగుడు ముక్కణ్ణి, అతని తమ్ముళ్లు వచ్చి చంద్రవంక గొడ్డళ్లతో తుమ్మచెట్లని చక్కగా చెలిగేవాళ్లు. చెట్టు చెలగటం ఒక కళ. కొసరు మాత్రం ఉంచి పంగలు ఇరక్కుండా కొమ్మలు కొట్టడం అందరికీ రాదు. కొమ్మలు చెలిగినాక చెట్టు చూస్తే కొమ్మలు, దాని శాఖలు, ఉపశాఖలు అన్నీ 'వి' ఆకారంలో సజీవ చిత్రంలా కనపడేవి. చిటారు కొమ్మల చిగుళ్లు తోడు పోయిన దిగులుతో గుబులుగా కనపడేవి. చెలిగిన కంప అంతా అక్కడొకటి ఇక్కడొకటీ మా ముప్పాతిక ఎకరం ఇళ్లస్థలమంతా పరిచేవాళ్లు. చెట్లు చెలిగే మోతకి నేనూ తమ్ముడూ లెగిసి గొర్రెలొస్తయ్యి అని ముఖం కడుక్కునేవాళ్లం. సూరీడుకన్నా ముందు గొర్రెల్ని తోలుకుని కొట్రవ్వ వచ్చేది. సంకలో అడ్డగుడ్డలో ఆమె పసికొడుకు ఉండేవాడు. పెద్ద కర్రకి కొంకి కత్తి కట్టి ముళ్ల తుమ్మ కొమ్మల్ని, వాటికున్న కాయల్ని గొర్రెలు అనువుగా మెయ్యటం కోసం తిరగేసేది.

తమ్ముడూ నేనూ చెంబూ గ్లాసులతో గొర్రెల పాలు పిండటానికి తయారు! పాపం ఒక్కో గొర్రె పాలు ఇచ్చేది. కొన్ని దొరక్కుండా పారిపోయేవి. కొన్నిటిని తమ్ముడు వెనక కాళ్లు పట్టుకునేవాడు. వాడికి చేతులు నెప్పి పుడితే వదిలేసేవాడు. ఫట్‌మని తన్నేవి. పాల చెంబూ నేనూ ఎల్లికిలా పడేవాళ్లం. తమ్ముడు కోతిలా కిసికిసీ నవ్వేవాడు.



"ఒరేయ్ సచ్చినోడా, నే పిండిన పాలు నేనే తాగేత్తా, నీకు కొద్దిగా కూడా పొయ్యను," అని ఉక్రోషంగా లెగిసి మళ్ల పరిగెత్తి దాని దగ్గరికి వెళ్లేదాన్ని. ఆది గుర్రుగా పొడవటానికి చూసేది. ఇద్దరం బుల్లి బుల్లి మేకపిల్లల్ని ఎత్తుకునేవాళ్లం. గుర్రం పిల్లలు నున్నగా, ఆటి తోకలు దూదిలా మెత్తగా ఉండేయి.

గొర్రెల పాలు తెచ్చి అమ్మని కాసి ఇమ్మనేవాళ్లం. అమ్మ ఆ వాసనకి ముఖం, ముక్కు చిట్లగిచ్చేది. ఈళ్లు పిల్లలా, బీట్రో దయ్యాలా? గొర్లపాలు తెచ్చి కాయమని సంపుతున్నారనేది. నాన్న తీసుకుని కాసిచ్చే వాడు. తమ్ముడూ, నేనూ పెద్ద పెద్ద గ్లాసుల నిండా తాగేవాళ్లం. మేపటం అయిపోయాక కొట్రవ్వ ఎల్లిపో యేది. ఆళ్ల మరుదులు పచ్చికంపని మండిలా ఏసేవాళ్లు.

మళ్లీ మజ్జాన్నం కోసం ఎదురుచూసేవాళ్లం. కొట్రవ్వ ఆమె కూతురు లాలి గుండ్రటి గుండిగ గిన్నెలు తీసుకుని ఇంటికి వచ్చేవాళ్లు. మా ఇంటి ముందు తియ్యటి నీళ్ల బోరు జమ్మి చెట్టు కింద ఉంది. దాని ముందు ఈ తపేళాలు కొండెర్ర మట్టితో తెల్లగా తోమి నీళ్లు కొట్టి నింపేది. అటిని ఒకదాని మీద ఒకటి ఉంచి పైన దాని మీద సిబ్బిరేకు మూతేసేది. దారానికి గుచ్చుకొచ్చిన ఎండుకొబ్బరి చిప్పలు తీసి, వెల్లుల్లి ఎండు చెట్ల కట్టనించి పాయలు విడదీసి గబ్బాలు వలిచి, ఎండు మిరపకాయలు, జీలకర్ర, ఉప్పు అన్నీ కలిపి కారం కొట్టేది. కొబ్బరిచిప్పలు, ఉప్పు, వెల్లుల్లి అన్నీ తెలుపే, కానీ కారం మాత్రం మా ఊరి కొండమట్టంత ఎర్రగా కమ్మటి వాసన ఇల్లంతా వచ్చేది. ఆ కారం అంతా ఒక గుడ్డలోకి తీసేది. ఆఖరున కొద్దిగా కుసుమలు, గురెల్లు (ఒక లాంటి కొండ పొద్దుతిరుగుడు గింజలు)లో గుడ్డలోని కారం కొద్దికొద్దిగా కలిపేది. మూడు రకాల కారాలు కొంచెం కొంచెం ఒక పళ్లెంలో నాన్నకి సారె పందేరంలా అవర్చేది. అవి నాన్న నెయ్యి కలుపుకుని లొట్టలేత్తా తినేవాడు. దొడ్లో ఉన్న ఎర్ర గోంగూరకాయలు కోసేది. ఆటిని కూడా మూటకట్టి ఒక గుట్టం మీద ఏసేది, వాటిని పొలం పట్టుకెలతా మమ్మల్ని రమ్మనేది.

'అమ్మా, నేనూ చేలో కెలతా,' అనేదాన్ని.

అమ్మ గుడ్లురిమి చూసేది వద్దని. నాన్న ఎప్పుడూ మా పక్కే. ఎల్లమనేవాడు.

పంపు దగ్గర ఉతికిన గుడ్డలూ, తోమిన అంట్లూ గుర్రానికి ఎనక కట్టేది. లాలి నన్ను, తమ్ముణ్ణి ఒక గుట్టం ఎక్కిచ్చేది. తను మాత్రం అయిదు పెద్ద తపేళాలు ఒకదాని మీద ఒకటి నెత్తిన పెట్టుకుని సంకలో అడ్డగుడ్డలో అమ్మకానీ మరి ఎవరన్నాగానీ పిల్లాణి పొడుకోబెట్టీ మెల్లిగా నడిచేవాళ్లం (గుర్రాలు నడిచేవి). గుర్రంమీద ఎప్పుడూ మర్ఫీ రేడియో ఉండేది. దాన్ని పెట్టమనేది. మేం తిప్పేవాళ్లం. సుగమ్ సంగీత్ మరాఠీ గాయని 'గంగూబాయ్ హంగల్'ని వినిపిస్తూ, తాను వింటూ వచ్చిన పాటలయితే పాడుతూ చేనువైపు తిరిగేది కొట్రవ్వ. అబ్బ ఎంత మంచి రోజులు! చేను చేరగానే మరుదులో, గొర్రెలు కాసే పిల్లలో వచ్చి తపేళాల్ని, మమ్మల్ని, బట్టల్ని అన్నీ దించే వాళ్లు.

పొయ్యి ఎలిగిచ్చి, ఎసరుపెట్టి మా దగ్గరికి వచ్చి కంబళి పరిచేది. దానిమీద కొన్ని చెక్క, వేరు, బొమ్మ లేసేది. వాటికి గుడ్డలు కట్టి, పూసల దండలేసి, బొట్టు పెట్టి ఆడుకునేవాళ్లం.

ఈలోపల ఎసరు మరుగుతా ఉండగానే చేటలో కొర్రబియ్యం ఏసుకొచ్చి టపిచ్చి టపిచ్చి పిచ్చి ఆనే ఒక సంగీత శబ్దంలాగా, చేటలో బియ్యం పైకి ఎగిరి నప్పుడల్లా తను కూడా భుజాలు ఎగరేస్తా, మధ్య మధ్యలో తలమీదనించీ జారిన పైట కప్పుకుంటా చెరిగి ఎసుట్లో సుయ్యిమని జారబోసేది. అవి ఉడుకు తుంటే, గోంగూరకాయలు, ఉప్పు, గొర్రెవెన్న, కొద్దిగా శొంఠిపొడి ఏసేది. దాన్ని దించి, ప్లేట్లలో వేసి, ఆవు నెయ్యి, కొబ్బరికారం కలిపి ముద్దలు చేసి పెట్టేది. మేం ముగ్గురం పెద్ద పళ్లెం అన్నం ఆవురావురుమని తినే వాళ్లం. ఎందుకో అమ్మ చేసిన నూనెలు పోసిన మసాలా ఫ్రైలు 'వ్యాక్ ఛీ' అనిపిచ్చేది.

పొద్దుకూకేటప్పటికి ఊరంతా తిరిగిన గొర్రెలు, ఆవులు, గుర్రాలు వచ్చేవి. వాటితో ఆడేలోపల వేడి వేడి రొట్టెలు, బెల్లంపొడి, రోటిపచ్చడి గొర్రెపాలతో పెట్టేది.

రాతిరికి ఒక గుడారం బయట కంబళి పరిచి ఎన్నో కథలు... తోడేళ్లు గొర్రెల్ని తినటం, ఎలుగుల్ని వాళ్ల తాత వట్టి చేతుల్తో చంపటం, చిరుతల్ని డప్పులతో అదిలియ్యటం, నక్కల్ని నిప్పుమండలతో భయపెట్టటంలాంటివి చెప్పేది. అవి విని వంటిమీద ఎంటికలు నిక్కబొడుచుకునేయి. తమ్ముడు వచ్చి చంకలో దూరేవాడు. పిరికి ఎదవ, ఆడంతే.

ఎర్రని గడ్డమట్టి పొలం, తెల్లని పిండివెన్నెల, నల్లని కంబళి, నీలాకాశం, వజ్రా ల్లాంటి చుక్కలు, చల్లగాలి, కొట్రవ్వ కథలు... అబ్బ ఎప్పుడు నిద్దట్లోకి జారేవాళ్లమో. పొద్దున్నే అమ్మ పంపిన పాలేరు వచ్చేదాక మెలకువ వచ్చేదికాదు.

ఛీ ఇంటికి ఎల్లకుండా ఎప్పుడూ ఈ పొలాల్లో, గొర్రెలతో, కొట్రవ్వతో ఉండొచ్చు కదా అనిపిచ్చేది. ఒకసారి బలవంతంగా తీసుకెలతంటే పాలేరు చెయ్యి కొరికాను. అప్పటినించీ తనకి భయ్యం. నేనొచ్చేదాకా ఆగి తీసుకెలతాడు. ఇక ఆళ్ల గురువులు వచ్చినప్పుడు పండగే పండగ. వాళ్లు బండారు పెట్టుకుని, గొర్రెలు, గొర్రెపిల్లలు, గుర్రాలు రోగాలతో మరణించకుండా మంత్రాలు వేసి రక్షలు కట్టేవాళ్లు. వాళ్లొచ్చి నప్పుడు మాత్రం మందలో మంచి లేతగొర్రెని కోసి వాళ్లకి విందు చేసేవాళ్లు. అప్పుడు అమ్మానాన్నని పిలిచే వాళ్లు. ఇక మేమయితే దాని మాంసం గిన్నెలో ఏసిన దగ్గరనించీ పళ్లెంలోకి పడేదాక ఒకటే ఆటలు. కొట్రవ్వ విడిగా అయితే మేకలు కొయ్యదు. తను పెంచిన మంద తన బిడ్డల్లాంటివని అనుకునేది. ఎప్పుడూ యాట మాంసం బయట కొని తినేది కాదు.

తను తినకపోయినా మా అందరికీ వండి వడ్డించేది. తన మరుదుల్ని, బిడ్డలని, గొర్రెలు కాసే సేవకుల్ని, గుర్రాలని, కుక్కల్నీ ఎంతో ఆప్యాయంగా, ప్రేమగా చూసేది. అట్టాగే చెట్లు చెలిగేటప్పుడు యజమాని దగ్గర లేడని తలలు కొట్టేసి మొండెం మిగిలిచ్చినా ఊరుకునేది కాదు. చెలిగిన చెట్టు చేవదేలి మళ్లీ ఎక్కువ చిగుర్లెయ్యాలనేది. కొమ్మలు కొట్టుకోవాలి, మొదళ్లు కాదు అని తిట్టేది. తుమ్మచెట్ల బంకంతా తీసి మాకిచ్చేది, పుస్తకాలు అంటిచ్చుకోమని. మందలో ఒక గొర్రె తప్పిపోయినా, వెతకటానికి ఎల్లిన మరుదులు రాకపోయినా విలవిలలాడేది. గొర్రెలకి తేలుకుట్టినా, మండ్ర గబ్బలు కరిచినా, మరుదులకి ఈత, తుమ్మముళ్లు నాటినా వాటి పైన గొర్రెవెన్న, ఉప్పు పెట్టి కాల్చేది. పుళ్లకి జిల్లేడు పాలతో వైద్యం చేసేది. గడ్డలయితే తిప్పతీగ ఆకులు ఆముదంలో తడిపి, మట్టి మూకుట్లో ఏంచి గుడ్డ కట్టేది. ఆమె పశు వైద్య దేవత కూడా!

అత్తకి కాళ్లొత్తి, కాళ్లు మొక్కి పడుకునేది. అట్టాంటి కొట్రవ్వ గొర్రెల మంద విడిపోవటమా, విడగొట్టుకోవటమా, గొర్రెల్ని గుర్రాలని పంచుకోవటమా, మందని విడగొట్టటమా. ఎదురుతిరిగి ఎవ్వరికీ నొప్పించే సమాధానం కూడా ఇవ్వని వ్యక్తి, నిండా ముళ్లతో నిండిన తుమ్మవనం కూడా కొట్రవ్వని చూస్తే ఆమె గొర్రెలకోసం ముళ్లని ఉంచుకుని, ఆకుల్ని కాయల్ని రాల్చుద్ది. ఆమె పొలాల్లో నడుస్తుంటే ఈమె నన్ను సారిణి చెయ్యటం కోసం వచ్చిన తల్లి అని కాళ్ల కింద మట్టిగడ్డలు కూడా నలుగుతయ్యి. అట్టాంటి మనిషి మందని పంచమనటమా? ఎవ్వరినడిగినా మీ నాన్నా అమ్మే పంచుతున్నారు అనంటున్నారు.

“అమ్మా... మా... నాన్నా... నా...”

అమ్మని అడగాలి, నేను పరీక్షలకి వెళ్లటం వల్ల ఈ సంవత్సరం జరిగిన విషయాలు తెలియలా. అమ్మ కోసం ఎతికాను.

“అమ్మా... అమ్మా... మా... మా...” అంటా అరిచా.

“ఏంటి? ఎందుకా రంకెలు,” అంది అమ్మ.

“ఏంటిమా కొట్రవ్వ వాళ్ల మందని పంచుతున్నారంట? నాన్నా నువ్వూ ఆటిని వేరు చెయ్యటం పాపం కదా?”

“కొన్ని పనులు పాపం పెరగకుండా ఉండటం కోసమే. కొందరు మోసేవాళ్లు, కొందరు మోపిచ్చుకునే వాళ్లు. కొట్రవ్వకి మోత తగ్గించి, ఊపిరి పీల్చుకుని, ఉసురు నిలుపుకుంటానికి ఊతం ఇద్దామని.”

“ఏం జరిగిందిమా? నాకు చెప్పవా. అందరూ మీరే ఎందుకో విడగొడతన్నారని అంటన్నారు.”

"నీకు ఎంతవరకూ చెప్పొచ్చో. కూతురుగా కన్నా ఒక స్నేహితురాలిగా ఆమె బాధ చెపుతాను. నీకు నీ తల్లిదండ్రుల పైన అనుమానాలు పోయి, వాళ్ల మీద మంచి అభిప్రాయం కన్నా చెడు భావన కలగకుండా ఉంటే చాలు."

అమ్మ కొట్రవ్వని పిలిచింది. తను మా కచ్చేరీ సావిట్లోనించి మెల్లగా వచ్చింది. చూశాను.

వచ్చింది తనేనా! ఎంత అందమయిన ఆత్మ విశ్వాసం. ఏమయింది! ఎంత మార్పు! పగిలిన ఎర్ర మట్టి నేలలా నెత్తురు లేకుండా, చిన్నప్పుడు ఊరి పొలిమేరలో దిష్టికోసం చెక్కి దిగేసిన ఎండు తుమ్మకట్టె ఎండకి ఎండి, వానకి తడిసినట్లుగా ఉంది.

"ఏ... ఏంటి కొట్రవ్వా?" తడబడ్డా. "ఇట్లా ఎందుకయిపోయా."

నన్ను కన్నార్పకుండా ఒక్క నిమిషం పాటు చూసి, అమ్మవైపు తిరిగింది... "బుజ్జమ్మకి అవసరమా ఇయన్నీ?"


"అవసరమే! ఇప్పుడు మనం వాళ్ల తల్లులం. ముందుముందు ఆళ్లు మన తల్లులు. తరాల మన సెరకి అర్థం వీళ్లతోనే పంచుకోవాలి. ఎక్కడో మన కష్టం వదులుకోటం కన్నా అయిన వాళ్ల దగ్గర బాధని దించుకోవటంలో తప్పులేదు."

చెక్కలామారిన మొకాన్ని బొమ్మలా కదుల్చుతూ చెపుతుంటే వినటమే నా వంతు.

"కూతురా, నీకు తెలుసుకదా... గొర్రెలు, గుర్రాలు, కోళ్లు, కుక్కలు, తోడేళ్లు, నక్కలు, నిద్దర లేని రాతిర్లు, మందల కాపలా. గొర్రెల బాస తెలిసినట్టుగా మనుసుల బాస రాదు. వాటి బాధలు తెలుసు. ఎప్పుడు ఆటికి ఆకలవ్వుద్ది. దాహమవ్వుద్ది, ఎద కొస్తయ్యి, ఈనతయ్యి, ఆటి కోపాలు, వాటికొచ్చే రోగాలు, వాటికి మందులు తెలుసు. తోడేలు ఏ రాతిరిలో ఆకలితో మందమీద పడుద్దో తెలుసు. అది ఆకలి కోసం ఒక పిల్లనే తింటది. కానీ, అంతం లేని ఆకలికి నేను ఇస్తరిలా మారిపోయా.

"మా నాయన 18 ఏళ్లకి పక్క మంద వాళ్లు చూడ్డానికి వస్తారని చెప్పాడు. గుడారం శుభ్రంగా ఊడ్చి కళ్లాపి చల్లి కంబళ్లు పరిచి మేకని కోసి వండి ఉంచాను. తల్లి లేని నాకు బాబాయ్ పెళ్లాం అండగా నిలిచింది. ఆళ్లది మరాఠీ దేశం. పోయిన వానాకాలంలో చెప్పి పంపితే, సంకురాతిరి నాటికి ఎలాగయినా నా పెళ్లి ఖాయం చెయ్యాలని వచ్చింది.

"నా మొగుడు, మా అత్త నన్ను చూట్టానికి మరుదులతో వచ్చారు. మా అత్త నా చేతులు, కాళ్ల పిక్క కండలు వత్తి వత్తి చూసింది. 'మగడు,



మరుదులు, మమ్మల్నందరినీ తట్టుకుని కట్టం చెయ్యాలి,' అంది. ఆ మాటలు ఆరోజు అర్థంకాలా.

"నన్ను పరిచ్చలు చేసినాక 10 గుఝ్జాలు, 100 మేకలు, 200 గొఱ్ఱెలు, తులం కంటె, కదుగు (ఒక మెడ నగ), కాళ్లకి ఎండి కడాలతో నా పెళ్లికి బయలు దేరాం. అదిగో అప్పుడు మొదలుకుని అరిగిన బండి ఇరుసులాగా తిరుగుతా ఉండా.

"పెళ్లి తరవాత కొత్త గుడారం, కొత్త గొఱ్ఱెల మంద, కొత్త పేర్లు... పెళ్లికాక ముందు పనిలేదు... ఈడ పొగులంతా పని, రాత్తిరి కక్కులొచ్చినట్టు కోరికలు పారబోసే మొగుడు... అంతలోనే కడుపున పడి కాసిన రొండు కాయలు... నాతోబాటు ఆళ్లదీ మూగబాద... ఎత్తుకుని పాలు తాగిచ్చే ఈలు కూడా లేని శాకిరి... శాకిరి.

"పచ్చగా ఉండే మొక్కని ఏరుపురుగు గొట్టి నిలువుగా ఎండినట్టు, నా మొగుడికి పచ్చవాతం ఒచ్చి మంచానికి అతుక్కుపోయాడు. కాలూచెయ్యీ సరిగ్గా ఆడక కొద్దికొద్దిగా కదిలిత్తా మంచంలో పడి ఉండే మొగుడు... ఇద్దరు బిడ్డలతోపాటు మూడో బిడ్డ అయ్యే.

"మా అయ్య తీసుకుపోతానని... మావాళ్లు ఒప్పుకుంటే గదా... 'మాకేం తక్కువ... మందకీ... ఇక్కడున్నా... అక్కడున్నా చాకిరీనే గదా... అయినా మా అన్నకి మేం మందులు కొనగలం,' అనె. నాయన దిగులుతో ఎనక్కి తిరిగాడు... ఇక నా పని...

"అడివి పావురాళ్లు రక్తం ఒళ్లంతా రాయటం... నూగులనూనితో రుద్దటం... వేడి చేసేవాటిని ఒండి పెట్టటం... ఈ మందని కాయటం.


"ఈళ్ల మందకేం తక్కువ. చాకిరి చేస్తే ఆడది కూడా సొత్తే. ఒకే పోతు మొత్తం మందకిలాగా.

"పొగులంతా గొఱ్ఱెలు... మొగుడి శాకిరి. చేను చేను... పొలం పొలం తిప్పి మందలు ఇవ్వటం... పొద్దుకూకితే కూడూ కుమ్మూ ఉడకేసి..." ఆగింది... నా వంక ఒక చూపు చూసి-

"ఇయ్యేకాదు... రాత్తిరికి తోడేళ్ల కత.

"ఇయ్యి బైట తోడేళ్లు కాదు.

"ఒకళ్ల తరువాత ఒకళ్లు.



“చూసినా ఎరగనట్టు ఉండే అత్త.

“ఏ పనీ చెయ్యకుండా నీరసంతో పడుండే మొగుడు.

“తరవాత పుట్టినాళ్లు ఎవలకి పుట్టారని గొఱ్ఱె, గొఱ్ఱె అడుగుతా ఉండట్టుగా. ముందెల్లే గొఱ్ఱెల్ని మిగిలి నయ్యి గుడ్డిగా ఎనకపోయినట్టు... ఊరూరూ... పొలం పొలంలో, చేలల్లో... గుఱ్ఱాలు, గొఱ్ఱెల్లో ఒక మూగ జీవంలాగా నేను... మజ్జ మజ్జలో మొగుడి జబ్బుకి వైద్యం...”

“పారిపోవాలని ఎపుడూ అనిపిచ్చలేదా కొ్రవ్వా?” అన్నా.

“చాలా తడవలు... ఎక్కడికిపోను? ముంగాళ్లు ఇద్దరు... మళ్లీ ఇద్దరు... మొత్తం నలుగురు. మరి బాగుండన్నాళ్లూ మొగుడితో ఉండి ఆడి కష్టం తిని... ఇవ్వాళ కాలూ చెయ్యీ బాగోలేదని ఈ ఐదో పిల్లాడ్ని, పశోడిని ఒదిలేసి ఎక్కడికి పొయ్యేది? ఎట్టా పెంచను? ఎక్కడికెల్లి తలదాసుకున్నా వదిలే రకాలా? చిన్న ప్యాణం నీది... నా కష్టం ఇనే రోత ఏ పగోళ్లకీ ఒద్దమ్మా? ఆఖరికి నాకన్నా పదేళ్ల తరవాత పుట్టిన నా చిన్న మరిదికి కూడా నా ఒళ్లు...” మాట్టాట్టం ఆపేసి, చూపులు మా ఊరి కొండమీద నిలబెట్టింది.

అమ్మ గబగబా నీళ్లగ్లాసు అందిచ్చింది.

“ఒకరోజు మితిమీరిన ఆళ్ల కామానికి ఒకళ్ల తరువాత ఒకళ్లు మీద పడితే నా ఏడుపుకి గాలి మూగ దయ్యింది... మంచం పక్కనే అనుభవిస్తున్న చిన్న మరిది, ‘నీ మొగుడు లెగిసొత్తాడా? రానియ్యి? ఆడు లెగిసేది లేదు, నీతో సంసారం చేసేది లేదు!’ అని అంటంటే... ఆ రోతని... సీదరని చూసిన మొగుడులో కొద్దిగా చలనం... కళ్లలో వాళ్ల మీద చూపిచ్చిన ఆశహ్యం. యాడాదిగా తీసుకున్న మందుల ఫలితమో... మూగజీవాలకి తిండిపెట్టి నీళ్లు తాగిచ్చిన ఫలితమో... ఏ చెట్టూ తలా మొదలూ కొట్టని మంచో... మంచం పక్కనే ఆనిచ్చి ఉండే కొంకికఱ్ఱని పట్టుకో మనీ, దానిని నా చేతికి ఇవ్వు అన్నట్టుగా ఉన్నై ఆ చూపులు. పొట్ట బిగిచ్చి దవడ ఎముకలు ఉబ్బిచ్చి ఆ కత్తి వంకా... నా వంకా మార్చి మార్చి చూసాడు. ఇసిగి అలిసిపోయిన నా కళ్లు కొంకికఱ్ఱని చూసినయ్యి. రోసంగా మారిన నిస్సత్తువ... పళ్ల బిగువుగా ఊపిరి బిగదీసి కొంకికఱ్ఱని అందుకున్నా... పొడుగాటి కొంకి కఱ్ఱ, దానికి బిగదీసి నారతో కట్టిన చంద్రవంక కత్తి... ఎన్నో చెట్లు, ఎఱ్ఱ తలలు ఏసిన కొమ్మలు చెలగటం తెలుసు... అంతే కత్తి అందుకుని ముందు నామీద పడ్డవాడినీ... తరవాత పడాలని చూసిన పశువులనీ బాదిన... కాదుకాదు చంద్రవంక కత్తితో గాట్లు... బాదుతా ఉంటే చేలో అద్దురాయిలాగా చూస్తా ఆనందపడే మొగుడు... పారిపోయి భయంభయంగా చేలలో దాక్కున్న మరుదులు... కాండ్రిచ్చి ఊపిచ్చు కున్న తల్లి...

“కూలబడి ఒక చెయ్యి మంచం కోడు మీద ఒక చెయ్యి మొగుడు మీదా ఏసి... బిడ్డలతో కూకున్నా.

“ఈ ఎముకల చేతులు న్యాయం కోసం అమ్మా నాన్నల తలుపు కొట్టినై.”

వాళ్లని చూసి కారే కన్నీళ్లని కూడా తుడుచు కోకుండా బాధపడతన్న అమ్మ... ఇదిగో ఇపుడు మందని ఇడగొట్టే పంచాయితీ... గొఱ్ఱెలు, గుఱ్ఱాలు, ఏమీవద్దు కూలి చేసుకుని బతుకుతాను, బిడ్డల్ని బతికిచ్చుకుంటాను అన్న శిథిల గుడారపు మనసూ... మనిషి.

రొండురోజుల తరవాత 500 గొఱ్ఱెలు, గుఱ్ఱాలు, నాలుగు కుక్కలతో భోజనం తరువాత కొత్త బట్టలు పెట్టి సాగనంపుతా అమ్మ కార్చిన కన్నీళ్లు మరవలేను.

కానీ పంచాయితీ ఒక తీర్మానం చేసింది. అదేంటి అంటే చుట్టుపక్కల పదిహేను ఊళ్లలో కొ్రవ్వ మంద తప్ప వేరే మందలు మేపటానికి లేదనీ... యేరేవాళ్లకి చెట్లూ పొలాలూ మేతకి ఇవ్వొద్దనీ.

నాకు మాత్రం కొ్రవ్వ బాధకి సమాధానం ఏంటో... ఎలా చెప్పాలో అర్థంకాక ఇప్పుడికీ తలిస్తే మనసు సముద్రమే అవ్వుద్ది.

ఒకప్పుడు మొత్తం మందని పెంచటం కోసం, ఇప్పుడు బిడ్డలూ మొగుడూ అనే మనుషుల వారసత్వపు మంద కోసం ఆమె బతుకు.

అవును ఆడదాని బతుకు మంద కోసమే. ❁



# భారతదేశ అత్యున్నత న్యాయస్థాన పీఠం పై ఓ రైతుబిడ్డ!

## సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ ఎన్.వి. రమణ

***మూడున్నర దశాబ్దాల క్రితం నల్లకోటు వేసుకుని కోర్టులో అడుగుపెట్టిన ఓ సాధారణ రైతుబిడ్డ భారత సర్వోన్నత న్యాయస్థానంలో ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టడం చిన్న విషయం కాదు. ప్రజాహక్కుల పట్ల మమకారం, వాటి పరిరక్షణ పట్ల నిబద్ధతల వెలుగులో సాగిన ప్రయాణం జస్టిస్ ఎన్.వి.రమణది.***

జస్టిస్ నూతలపాటి వెంకటరమణ ఒక సామాన్యుడిగా తన ప్రస్థానం ప్రారంభించారు. అంచెలంచెలుగా ఎదిగారు. ఇప్పుడు అసామాన్య స్థానాన్ని అందుకున్నారు. భారతదేశ 48వ ప్రధాన న్యాయమూర్తిగా ఏప్రిల్ 24న ప్రమాణ స్వీకారం చేసిన రెండవ తెలుగు వ్యక్తి జస్టిస్ వెంకటరమణ. మొదటిసారిగా 1966లో 9వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ కోకా సుబ్బారావు నియమితులవ్వగా దాదాపు 55 ఏళ్ల తర్వాత జస్టిస్ వెంకటరమణ నియమితులవ్వడం తెలుగువారందరికీ గర్వకారణం.

విద్యార్థి దశలోనే సామాజిక అంశాలపై అవగాహనతో ఉద్యమాల్లో పాల్గొన్న వెంకటరమణ సామాజిక చైతన్యానికీ, సాహిత్యానికీ మధ్య సంబంధం ఉందని నమ్ముతారు. మాతృభాషపై ఆయనకు మక్కువ ఎక్కువ. అనేక ప్రత్యేకతలు, విలక్షణ వ్యక్తిత్వం గల జస్టిస్ రమణ ఓ సాధారణ రైతుబిడ్డ.

భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులైన జస్టిస్ వెంకటరమణ తానా మహాసభలకు రెండుసార్లు అతిథిగా విచ్చేసారు. వారికి తానాపత్రిక అభినందనలు...

*"రావిశాస్త్రి చెప్పినట్లే మన సమాజంలో కొన్ని వ్యవస్థీకృత లోపాలున్నాయి! కోర్టులు, న్యాయం అనేది అందని ద్రాక్షలా ఉండకూడదనేదే నా అభిప్రాయం కూడా. మన కోర్టుల్లో న్యాయవాదుల ద్వారానే కథ నడుస్తుందని, దీనివల్ల అన్యాయాలు, కేసులు ఆలస్యం కావడాలు జరుగుతుంటాయని రావిశాస్త్రి రాశారు. అలా అన్యాయానికి గురైన వారిని చూస్తే బాధ కలుగుతుంది. వారికి ఏదో ఒకటి చేయాలన్న తపన ఉంటుంది. వ్యక్తులుగా ఈ పరిస్థితిని సరిదిద్దేందుకు, వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తూనే ఉండాలి."*

-జస్టిస్ వెంకటరమణ

CURIE LEARNING
*learning with the leader ...*

# WE ARE LOOKING
## for FRANCHISEE PARTNERS



Curie Learning is a leading provider of customized after school learning programs for students Pre-K through high school.

**Our Programs:**

- K to Grade 7 Advanced Math & English program
- Specialized coaching for Magnet / Gifted and Talented School Entrance
- SAT / PSAT / ACT Specialized Coaching
- Creative English Writing
- Competitive Math Coaching
- S T E M Programs and other Academic Camps

### OTHER LOCATIONS

| | |
|---|---|
| **Gainesville - VA** | gainesville.va@curielearning.com |
| **Ellicott City - MD** | ellicottcity.md@curielearning.com |
| **German Town - MD** | germantown.md@curielearning.com |
| **Edison - NJ** | edison.nj@curielearning.com |
| **Exton - PA** | exton.pa@curielearning.com |
| **Cumming - GA** | curie.atlanta@gmail.com |
| **Frisco - TX** | frisco.tx@curielearning.com |
| **Troy - MI** | troy.mi@curielearning.com |
| **Plymouth - MN** | plymouth.mn@curielearning.com |
| **Richmond - VA** | richmond.va@curielearning.com |
| **Apex - NC** | apexcurie@gmail.com |
| **Sunnyvale - CA** | sunnyvale.ca@curielearning.com |

**To know more about franchisee opportunity write to :**

**rao@curielearing.com**

**or call on**

**703 582 0436 or 703 762 6120**

**Corporate Centers**

HERNDON.VA : herndon.va@curielearning.com
SOUTHRIDING.VA : southriding.va@curielearning.com
ASHBURN.VA : ashburn.va@curielearning.com

www.curielearning.com

**One stop solution for your child's academic needs...**

# కొసరి పాటల కొసరాజు



***కొసరాజు పేరు వినగానే రైతుజీవితదర్పణాలవంటి గేయాలు, తాత్వికగీతాలు, అజరామర హాస్యగీతాలు, ఇంకా వందలాది పల్లెటూరిపాటలు, జానపదగీతాలు, ప్రబోధగీతాలు సినీ సంగీత ప్రియులకు జ్ఞాపకానికి వస్తాయి.***

***కొసరాజు రాఘవయ్య గారిని తొలుత సినీరంగానికి తన 'రైతుబిడ్డ' సినిమా ద్వారా పరిచయం చేసినవారు గూడవల్లి రామబ్రహ్మంగారు. మలిప్రవేశం, చాలా కాలానికి 'పెద్దమనుషులు' సినిమాతో గానీ జరగలేదు. 'పెద్ద మనుషులు', ఆ తర్వాత 'రాజూ పేద' పాటల విజయం, 'రోజులు మారాయి' సినిమాకు దారి తీసాయి. 'రోజులు మారాయి' అఖండ విజయంతో కొసరాజు సినీరంగంలో స్థిరపడ్డారు.***

***మరో మూడు దశాబ్దాలపాటు, అంటే జీవించి వున్నంతకాలం ఆయన పాటలు వ్రాసినా ప్రథమార్థంలో ప్రధానంగా 1970 ప్రాంతాలవరకూ వచ్చిన కొసరాజు పాటలకు ఉన్న విస్తృతి, వైవిధ్యం, నైగనిగ్యం ఆయనను 'జానపద కవిసార్వభౌమ' బిరుదానికి అర్హుణ్ణి చేశాయి. ఆ పాటలలో మరికొన్నింటిని ఈ వ్యాసంలో చూద్దాం.***

## సి.ఎస్. రావు సినిమాలు



సి.ఎస్. రావుగా అందరికీ తెలిసిన చిత్తజల్లు శ్రీనివాసరావుగారు చలన చిత్ర 'నాన్నగారు' సి. పుల్లయ్య గారి కుమారుడు అని చెప్పుకున్నాం.

1930ల్లో తండ్రిగారి సినిమాల్లో బాలనటుడిగా ప్రారంభించి పొన్ని (1953) అనే తమిళ చిత్రంతో దర్శకుడిగా మారి ఎన్నో విజయవంత మైన చిత్రాలకు దర్శకత్వం వహించిన సి.ఎస్. రావు సినీజీవితం ఐదు దశాబ్దాలకు పైగా సాగింది. ఇంత సుదీర్ఘమైన సినీ ప్రయాణం కలిగినవాళ్లను- ఉదా: అక్కినేని, పద్మనాభం- వేళ్లమీద లెక్కపెట్టవచ్చు.

ఆయనలాగా అరవైకి పైగా సినిమాలకు దర్శకత్వం వహించిన వారు ఆ తరంలో ఒక్క విక్టరీ మధుసూదనరావుగారే కనపడతారు. వీటిలో శ్రీకృష్ణ తులాభారం (1955), శ్రీకృష్ణ మాయ (1958) వంటి పౌరాణికాలు, ప్రతిజ్ఞాపాలన (1965), కంచుకోట (1967) వంటి జానపదాలు, వైవిధ్య ఇతివృత్తాల సాంఘికాలు ఇలా అన్నిరకాల సినిమాలు ఉన్నాయి.

విశ్వనాథ వారి ఏకవీర (1969) తెరకెక్కించిన దర్శకుడు సి.ఎస్. రావుగారే. సి. నారాయణరెడ్డి తొలి సారిగా సంభాషణలు వ్రాసిన సినిమా కూడా ఇదే.

శంకర్-జైకిషన్ తొలిసారి తెలుగులో సంగీతం చేసిన జీవితచక్రం (1971), మహానటుడు ఎస్వీ రంగారావు చివరి చిత్రం 'యశోదకృష్ణ



(1975)' దర్శకుడు కూడా సి.ఎస్. రావు గారే.

తండ్రిగారితో కలిసి ఆయన తీసిన లవకుశ, 1964లో జాతీయస్థాయిలో ఉత్తమ తెలుగు చిత్రంగా రాష్ట్రపతి రజత పతకం అందుకుంది. 1969లో సి.ఎస్. రావు దర్శకత్వం చేసిన సందేశాత్మక చిత్రం 'దేశమంటే మనుషులోయ్' కూడా ఉత్తమ తెలుగు ప్రాంతీయ చిత్రంగా జాతీయ పురస్కారాన్ని అందుకుంది.

సి.ఎస్. రావుగారి సినిమాల్లో కొసరాజు వ్రాసిన పాటలు రెండు దశాబ్దాలకు పైగా వచ్చాయి. వీటిల్లో కొన్ని ఇంతకుముందే చూశాం. ఇప్పుడు మరికొన్ని చూద్దాం.

దర్శకుడిగా సి.ఎస్. రావుకు తెలుగులో మొదటి అవకాశాలు ఆయనకు పిల్లనిచ్చిన మావగారే అయిన కడారు నాగభూషణం గారి శ్రీ రాజరాజేశ్వరి సంస్థలో వచ్చాయి. వీటిలో 'అన్న-తమ్ముడు(1958)' సినిమాలో మొదటిసారి కొసరాజుగారి పాటలు కనపడతాయి.

*రగులుతుంది రగులుతుంది - ఎగురుతుంది*
*నిరుపేదల బాధలతో నిప్పురవ్వ చిటాపటా ॥రగులు॥*

*నుసిగప్పిన ఈ నిప్పే గప్పుగప్పుమని మండి*
*కారడవుల కాల్చుతుంది*
*కటికరాళ్ల వేపుతుంది ॥రగులు॥*

*దారిద్ర్యము నణగింపగ త్యాగమ్మును బోధింపగ*
*సత్యమ్మును సాధింపగ శాంతివీణె మ్రోగింపగ*
*తిరుగుతుంది తిరుగుతుంఇ - రాట్నచక్రం*
*విజయానికి సాధనమీ విష్ణుచక్రం*

*గగనమ్మును కదుపుతుంది భూతలమును వూపుతుంది*
*పెడదారికి లాగుతుంది బీభత్సం చేస్తుంది*
*రుద్రమాంబ రౌద్రంలో ఝాన్సిరాణి శౌర్యంలో*
*తొలకరించు వమెరుపువలె విస్తరించు వెలుగువలె*
*॥రగులు॥*

*నిదురబోవు మాజాతికి మేలుకొలుపు పాడాలీ*
*తప్పటడుగు వేయకుండ ధర్మంతో నడవాలి*
*కాలగతిని గుర్తించి కళ్లుతెరచి చూడాలీ*
*విశ్వసోదర ప్రేమ వెల్లివిరిసి పోవాలీ ॥రగులు॥*

*ఓహోయ్ పిల్లలూ!*
*రండి రండి పిల్లాల్లారా ముందుకు రండి*
*పాలబుగ్గల బాబుల్లారా రుచి చూడండి*
*మన పెద్దలు ఈ మిఠాయి మహిమ తెలియలేక చెడిరి*
*ధర్మాన్నే కాలదన్ని తగవులాట పెంచుకొనిరి*
*తిన్నని మీ మనసుల్లో తియ్యదనం చేర్చుకోండి*
*తెలుగుజాతి గొప్పదనం దేశంలో చాటండోయ్*
*తీపిమిఠాయి, ఈ తెలుగు మిఠాయి*
*మూడుకోట్ల తెలుగువాళ్లు తినే మిఠాయి*
*బలే తేనె మిఠాయి ॥తీపి॥*

*ద్వేషాలను పురిగొల్పే రోషాలను మరచిపోండి*
*పార్టీలను కలుపుకొని పరువు నిల్పబెట్టుకోండి*
*దీక్షతో ఆంధ్రప్రదేశ రక్షణ గావించుకోండి*
*ఆంధ్ర మిఠాయి ఆరగించి*
*ఐకమత్యం నేర్చుకోండి ॥తీపి॥*

*నగలకు పైగం వృధాగా తగలేస్తారెందుకు*
*డాబుసరిగ షోకులకు డబ్బులు పోస్తారెందుకు*
*చదువే మనజాతికంత సహజమైన భూషణమోయ్*
*కాదుగూడదంటారా గమత్తులు చూపిస్తా*
*కానీకి గడియారం అర్ధణాకు ఆటగుఱ్ఱం*
*నెక్లెస్ కావాలంటే నిమిషంలో చేసిస్తా ॥తీపి॥*



ఈ సినిమా నుంచి రగులుతుంది రగులుతుంది ఎగురుతుంది నిరుపేదల బాధలతో నిప్పురవ్వ... పాట సాహిత్యం చూడండి.

ఈ పాట పోకడ చూస్తే అభ్యుదయ సాహిత్యం ప్రభావం స్పష్టంగా కనపడుతుంది. ఇటువంటివి కొసరాజు వ్రాసినవి జయం మనదే, శభాష్ రాముడు

మొదలైన సినిమాల్లో చూశాం.

ఇది కూడా చాలా అందమైన పాట. నిప్పురవ్వ స్వాభావిక లక్షణాలు- గాల్లోకి ఎగరడం, నుసి కప్పి నట్టుగా ఉంటూనే ఒక్కసారి జ్వలించడం- పల్లవిలో అందంగా వాడుకున్నారు కొసరాజు. అలా ప్రజ్వలించిన నిప్పు దావానలాలు రేపటం పకృతి సహజం. అభ్యుదయ గీతం నేలవిడిచి సాము చెయ్యకుండా స్వభావోక్తితో అలంకరించడం కొసరాజు ముద్ర. 'కటిక రాళ్లు వేపడం' అన్న ప్రయోగం ఎంత బాగుందో చూడండి. అందరికీ శుభం జరగాలి అని కోరుకునే చివరి పంక్తులు కూడా చాలా బాగుంటాయి.

ఈ సినిమా కోసమే ఓహోయ్ పిల్లలు రండి రండి అంటూ కథానాయకుడు రవి మిఠాయి అమ్మే వేషంలో పాడిన 'తీపి మిఠాయి ఈ తెలుగు మిఠాయి' పాట కూడా కొసరాజు వ్రాసిందే.

మిఠాయి అమ్మే పాటకు తెలుగుజాతి గొప్పదనానికి నిజానికి ముడి పెట్టాల్సిన అవసరంలేదు. ఇటువంటి మామూలు పాటలో తెలుగువారి ఐకమత్యరాహిత్యం (దానికి కారణం వాళ్లు మిఠాయి తినకపోవడమే అన్న చమత్కారం), అప్పుడే కొత్తగా వెలసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రక్షణావసరం, అందుకు కావాల్సిన చైతన్యానికి చదువు అవసరం అన్న నినాదం ఇవన్నీ ఆ తరంవారి ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ ఈ పాట గౌరవాన్ని పెంచుతాయి. ఆనాటి ఆకాంక్షలు, భయాలు ఈ రోజున ఉన్న పరిస్థితులతో పోల్చి చూసుకుంటే మనకు మిగిలేది ఖేదమే.

## 2

సుందర్‌లాల్ నహతా, అశ్వత్థ నారాయణ నిర్మాతలుగా తీసిన కొన్ని సినిమాలులో కొసరాజు పాటలు ఇంతకుముందు పరిశీలించాం. వీటిలో మంచి మనసుకు మంచిరోజులు, శభాష్ రాముడు సి.ఎస్.రావు దర్శకత్వం వహించినవే. ఈ కోవకు చెందిందే శ్రీ ప్రొడక్షన్స్ వారి అభిమానం (1960).

ఇందులో 'దయగల తల్లికి మించిన దైవం వేరే లేదురా' అన్న పాట కొసరాజు వ్రాసారు.




ఇదే సినిమాకు శ్రీశ్రీ వ్రాసిన 'తల్లిని మించి ధారుణి వేరే దైవం లేనే లేదురా' సాహిత్యం ఈ పాటకు చాలా దగ్గరగా ఉంటుంది.

*దయగల దల్లికి మించిన దైవం వేరే లేదురా*
*ఎన్ని లోకముల వెదకి చూచినా లేనేలేదురా!*
*అప్పుల పాలై ఆస్తులు పోయి- నాయనువారే కరువైనా*
*చెట్టు విడిచినా పక్షి విధానా కాలం గడిపేనా ॥దయ॥*

*కుటుంబబాధల కృంగి కృశించి- జీవితాశయే దిగజారీ*
*అన్యాయంగా నిండు ప్రాణమును ఆహుతి జేసేనా ॥దయ॥*

*మాతృదేవతను మన్ననజేసే పువ్వులతోను పూజించీ*
*అభిమానంతో కొలిచే భాగ్యం అందరికబ్బేనా ॥దయ॥*

*గర్భవాసమున కనిపెంచీ ముద్దుముచ్చటా లాంచీ*
*చదువు సాములా చెప్పించీ సర్వము నీవని భావించీ*
*జననికి సాటెవరూ ॥దయ॥*

*కొడుకు కోసమై త్యాగంచేసీ కొడుకు క్షేమమే ఆశించీ*
*ఆనందమ్మున అసువుల విడిచీ తల్లుల మరిచేమా ॥దయ॥*



శ్రీశ్రీ పాట ఆనంద సమయంలో వచ్చే పాట. కొసరాజు పాట ఒక విషాద సన్నివేశంలో నేపథ్యంలో వినిపించేది. మొదటిది జిక్కీ పాడితే రెండవది సుశీల పాడారు. రెండూ కమనీయంగా ఆయా సన్నివేశాలకు తగ్గట్టు స్వరపరిచినవారు సంగీత దర్శకుడు ఘంటసాల. రెండు పాటలకు సాహిత్యం ఒకరే (శ్రీశ్రీ) వ్రాసినట్టుంటుంది. కొసరాజు తన మామూలు శైలికి భిన్నంగా వ్రాసి ఒప్పించిన మరో పాట 'దయగల తల్లికి మించిన దైవం'.


## 3

నర్తనశాల తీసిన శ్రీధరరావు-లక్ష్మీరాజ్యం (రాజ్యం పిక్చర్స్‌వారు) సుందర్‌లాల్ నహతా సమర్పణలో సి.ఎస్. రావు దర్శకత్వంలో 1968లో గోవుల గోపన్న సినిమా తీశారు.

నహతాగారి ఎన్నో సినిమాల్లోలాగా ఈ సినిమాకు కూడా సంగీత దర్శకుడు ఘంటసాల. పాటలన్నీ చాలా బాగుంటాయి. అన్నింటికన్నా కొసరాజు వ్రాసిన 'వినరా వినరా నరుడా...' ఎంతో ప్రసిద్ధికెక్కింది.

కొసరాజుకు పశుసంపద అంటే ఉన్న పక్షపాతం ఎన్నో పాటల్లో చూశాం. గోమాత, పామరుడైన మానవుడితో, మానవ జీవితంలో తాను, తన సంతతి, పోషించే పాత్ర గురించి బోధ చేసినట్టుగా అద్భుతంగా ఈ పాట వ్రాసారు కొసరాజు.

సినిమాలో ఈ పాట పాడుకున్న కథానాయకుడు గోపన్న గోవులు కాచుకునేవాడు. అతనికి గోవులంటే పంచప్రాణాలు.






*వినరా వినరా నరుడా! తెలుసుకోర పామరుడా!*
*గోమాతను నేనేరా! నాతో సరిపోవలవురా ॥వినరా॥*

*కల్లాకపటం యెరుగని గంగిగోవును నేనూ*
*ఏది చెప్పినా కాదని ఎదురుచెప్పలేను*
*పారేసిన గడ్డి తినీ బ్రతుకు గడుపుతున్నాను*
*పరుల సేవకే సర్వం త్యాగం చేస్తున్నాను ॥వినరా॥*

*కమ్మనైన గుమ్మపాలు కడవలతో ఇస్తున్నా*
*నా దూడల కాదని మీ కడుపులు నిండిస్తున్నా*
*వయసుడిగిననాడు నన్ను కటికివాని పాలజేస్తే*
*ఉసురు గోలుపోయి మీకే ఉపయోగిస్తున్నాను ॥వినరా॥*

*నా బిడ్డలు భూమిచీల్చి దుక్కి దున్నుతున్నవోయ్*
*నా యెరువున పైరు పెరిగి పంట పండుతున్నదోయ్*
*నా చర్మమె మీ కాలికి చెప్పులుగా మారునోయ్*
*నా ఒళ్లె ఢంకాలకు నాదము పుట్టించునోయ్... ॥వినరా॥*

ఇది చాలనట్టు ఇదే పాట నాయికా నాయకులకు ఒక యుగళంగా మళ్లీ వినపడుతుంది.

ఈ పాట చరణాల్లో ఆవు యొక్క ముఖ్యత్వాన్ని ఇంకాస్త లోతైన విషయాల్లోకి తీసికెళ్లారు కొసరాజు.

పశువుల కొమ్ములతో దువ్వెనలు ఇప్పటికీ వివిధ దేశాల్లో తయారుచేస్తారు. గృహప్రవేశం రోజు ఆవునీ దూడనీ ఇంట్లోకి తీసుకొస్తారు శుభం కోసం.

ప్రాణం పోయిన తర్వాత కూడా యముడి సన్నిధికి వెళ్లేటప్పుడు వైతరణీ నదిని దాటాలంటే మనిషి ప్రేతానికి ఒక ఆవు సహాయం చేస్తుందని పురాణాలలో ఉంది. పితృకర్మల్లో గోదానం చేయాలనటం కూడా ఇందులో భాగమే.

గోవుల గోపన్న సినిమాకి కొసరాజు వ్రాసిన మూడో పాట డ్రై క్లీనింగ్ మీద హాస్యగీతం 'దండం డ్రై క్లీనింగ్ ఎండన్‌గా పేరుంది...' అన్నది.



వినరా వినరా నరుడా తెలుసుకోర పామరుడా
గోమాతను నేనేరా నాతో సరిపోలవురా... ॥వినరా॥

కల్లాకపటం ఎరుగని గంగిగోవును నేను
ఏది చెప్పినా కాదని ఎదురుచెప్పలేను
పారేసిన గడ్డితిని బ్రతుకు గడుపుతున్నాను
పరుల సేవకే సర్వం త్యాగం చేస్తున్నాను ॥వినరా॥

నా కొమ్ములె దువ్వెనలై మీ తల చిక్కునుదీర్చు
నే కల్పించిన విబూతి మీ నొసటను రాణించు

నా రాకయె మీ ఇంట్లో శుభములెన్నో కలిగించు
నా చేయూతయే చివరకు వైతరణినిదాటించు ॥వినరా॥

రకరకాల వృత్తుల వారి గురించి అలవోకగా ఎన్నో పాటలు వ్రాసిన కొసరాజుకు ఈ పాట నల్లేరుపై బండి నడక.

బంగారు మనసులు (1973)' సినిమాలో కూడా 'ఇస్త్రీ ఇస్త్రీ ఇస్త్రీ ఇదేరా బస్తీ ఇస్త్రీ' అనే ఒక ఇస్త్రీ పాట కొసరాజు వ్రాసారు.

ఇక్కడ కళాపెళా అన్నమాట గమనించదగ్గది. కట్టెలపొయ్యిమీద సలాసలా కాచటానికి ఈ మాట వాడతారు.

అంతేగాక దండం డ్రైక్లీనింగ్ పల్లవిలో కొసరాజు వాడిన 'ఎండన్' అనే మాటకు ఆసక్తికరమైన చరిత్ర ఉంది.

మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభంలో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని చీకాకు పరచటానికి హిందూ మహా సముద్రం, బంగాళాఖాతాల్లో ఒంటరిగా యథేచ్ఛగా సంచరించి 1914 సెప్టెంబర్ అక్టోబర్ నెలల్లో 23 నౌకలను ముంచివేసి సంచలనం సృష్టించిన జర్మన్ యుద్ధనౌక పేరు ఎండన్.

ఎండన్ సెప్టెంబర్ 22న మద్రాసు తీరంపై గుళ్ల వర్షం కురిపించి అక్కడ ఉన్న 5 బర్మా కంపెనీ చమురు ట్యాంకులను పేల్చివేసింది. భారత భూభాగంపై మొదటి ప్రపంచ యుద్ధం దాడి చేయటం ఆ ఒక్కసారే జరిగింది.

దక్షిణ భారతంలో ముఖ్యంగా తమిళ, మలయాళం భాషల్లో ఎండన్ అన్న మాట భయం గొలిపే సంగతిగానేగాక, శక్తి, తెగువ, తెలివి, చాకచక్యం అన్న అర్థాల్లో వాడుకలోకి వచ్చింది.

తెలుగులో బూచి (బొబ్బిలి యుద్ధం సమయంలోని పరాసు సేనాని బుస్సీ పేరు నుండి బూచి వచ్చింది అంటారు)లాగా తమిళంలో ఎండన్ అన్న మాట పిల్లలను భయపడడానికి వాడతారట.

దండం డ్రై క్లీనింగ్ యండన్‌గా పేరుతుంది
ఉతికిస్తాం ఉతికిస్తాం వరసబెట్టి ఉతికిస్తాం ॥దండం॥

తొందరగా వుందంటే నిలవబెట్టి ఉతికిస్తాం
బిఱ్ఱుగ వుండాలంటే కళాపెళా గంజేస్తాం

లంగాలిచ్చినగాని లుంగీలిచ్చినగాని
తేడా చూడక మేము దెబ్బమీద దెబ్బేస్తాం ॥దండం॥

గొప్పగొప్ప అమ్మొగోర్లు-గుమ్మంటో వుంటారు
పెద్దపెద్ద అయ్యోగార్లు క్యూల నిలబడతారు
నమ్మకమ్ముగల లాండ్రీ నలుగురు వచ్చే లాండ్రీ
యెడతెరపే వుండదండీ యెప్పుడైన చూడండి ॥దండం॥

నైలానులు, జార్జెట్టులు నలగకుండ తోమిస్తాం
మడత విప్పకుండానే పట్టుచీర్ల పనిపడతాం
అద్దెకు మేం ఇచ్చినట్లు అసలు కైపు చేసినట్లు
పట్టుకోని ఋజువు చేస్తే పదివండలు బహుమానం
॥దండం॥

డబ్బు శాశ్వితం కాదు డాబులేంది పనికాదు॥దండం॥

**4**

అభ్యుదయభావాలు గల వ్యక్తిగా, విజయవంతమైన చిత్రాల నిర్మాతగా, ప్రయోగాత్మక చిత్రాల రూపకర్తగా పేరున్న యు. విశ్వేశ్వరరావు, సి.ఎస్. రావు దర్శకత్వంలో వరుసగా కంచుకోట (1967), నిలువుదోపిడి (1968), పెత్తందార్లు (1970), దేశోద్ధారకులు (1973) చిత్రాలు నిర్మించారు.

విజయవంతమైన ఈ చిత్రాలన్నిటికీ ఎన్టీఆర్ కథానాయకుడు, మహదేవన్ సంగీత దర్శకుడు. (రామారావుగారికి విశ్వేశ్వరరావుగారికి వియ్యం ద్వారా బంధుత్వం కూడా ఉంది.)

పై నాలుగు చిత్రాల ఘనవిజయాల పునాదితో స్వీయ దర్శకత్వంలో తర్వాత విశ్వేశ్వరరావు తీర్పు (1975), మార్పు (1978)వంటి ప్రయోగాత్మక చిత్రాల




అయ్యలార ఓ అమ్మలార మముగన్న తల్లులారా-దేవా
వింతయైన కథ చెప్పద వినుడీ వీరపుత్రులారా
అనగనగా యీ భరతభూమిలో చుప్పనాతి పల్లె ఆ
వూళ్లోనే పోగయ్యారు పేరు గొప్పవారు
ఊరు మొత్తమును ఉద్ధరించగా తందానా
పల్లెనంత పిడికిట్లో ఇగింపగ ॥
పంచాయితీనే పెట్టడానికీ ॥
జిత్తులపై ఎత్తులు వేసీ ॥
పరిపాలింపగ ఘనుడు ఒక్కడూ ॥
బయలుదేరినాడా ॥

తరిగిట్ట జంతరిత
వీరమ్మ డబ్బుతో రామా భళిభళీ
మారెమ్మ సొమ్ముతో రామా ॥
పంచాయితీలోన గెలిచాడూ ॥
సమితి ప్రెసిడెంటు పదవి చేపట్టాడా ॥

ఓ రామ రాఘవా శ్రీరామ రాఘవా
రామయ్య రఘుకుల సోమా
తరిగిట్ట ఝంతరిత

అంత యిదిగా ఎట్టా గెలిచాడ్రా?

ఏముందీ? ఐదురూపాయల నోటు, అరకాయ మందు

పచ్చనోట్లు జేబుల్లో దోపీ
మెంబర్లకు లంచాలను మేపీ
కార్లలోన బహుదూరం పంపీ
సమితికి ప్రెసిడెంటయ్యాడా
మన నెత్తికి టోపీ పెట్టాడా...
రామరామ పాహీ కోదండరామ పాహీ
హరి రామచంద్ర పాహీ వేశాడు మనకు టోపీ

ఒరేయ్
ఉన్నమాట నేనన్నానని మీరులిక్కి పడవద్దు
అవును
లేనిమాట పొరపాటున అంటే లెక్కచెయ్యవద్దు
అవును
పంతులమ్మను బదిలి చేసెరా సై
పంతులయ్యకు దూరం చేసెరా సై
ఇంటి చుట్టు తిప్పుచుండెరా సై
ఆశలేవో చూపెడతారా

భళానంటి భాయి తమ్ముడా
మేల్ భళానోయి దాదానా
ఎస్టిమేట్లెన్నెన్నో వేసెరా సై
రోడ్లు వేసినట్లు రాసెరా సై
అన్నిట్లో వాటాల్ గొట్టెరా సై

అందర్నీ గుప్పిట్లో పెట్టెరా సై
తతక్కతోం
దొంగలు దొంగలు కూడారా
తిమ్మిని బమ్మిని చేశారా

భళానంటి భాయి తమ్ముడా
మేల్ భళానోయి దాదాన
నిలువుదోపిడి చేశాడా
ఇంతవాడు అయ్యాడా

వచ్చేఆళ్లకు పూలదండలూ
పొయ్యేవాళ్లకు టీ పార్టీలూ
ఆ పై వాళ్లకు సదుపాయాలూ
ఎన్నో రఖాల చెక్కభజనలూ
రామరామ పాహీ కోదండరామ పాహీ
హరి రామచంద్ర పాహీ కోదండరామ పాహీ

చూసేదీ మేసేదేగానీ, చేసేదేమీ లేదన్నమాట
లేకేం?
ఎండకు ఎండే రైతుకివ్వమని ఎరువులిచ్చినారా
అసలు ధరలకే అమ్మాలంటూ ఆంక్షబెట్టినారా
అవును
ఏమయ్యాయిరా?

ఏమవుతై? నేలమీదేస్తే నాలి చచ్చుద్దనీ, మెట్టమీదేస్తే
పొట్టి పోద్దనీ, బ్లాకులో భద్రంగా దాచార్రా
ఎరువులందక పేదరైతుల బ్రతుకులు బరువాయే
బ్లాకున కొనుటకు భార్యల మెడలో పుస్తెలమ్ముడాయే
అంతేకాదు నాయనా
పసిపాపల ప్రాణాలు నిల్పగా పరాయి దేశాలూ
పాలపొడిని ప్రెసిడెంట్లు పరంగా పంపిరి బస్తాలూ
బస్తాలన్నీ బస్తీ నుండి బయటికి రాలేదూ
అయ్యో...
పిల్లల కడుపులు కాల్చి మేడలు మిద్దెలు కట్టరా
ఈ ఆస్థిపాస్తులూ, ఈ పదవులూ శాశ్వతమా బాబూ?
మధుర జీవనులు మాన్యులెందరిట మన్నైనారన్నా
మనం మాత్రమిట శాశ్వతమ్ముగా మనగలమంటన్నా
దేవా...
ఈ తనువునెంత పోషించి పెంచినా

నాయనా! ఈ పాపిష్టి తనువును, పంచభక్ష్య పరమాన్న ములతో ఎంతగా పెంచి, పోషించినప్పటికీ, హంస తూలికా తల్పమందు, అంత:పుర భవనములందు ఎంతగా పరుండబెట్టి దొర్లించినప్పటికీ తనువునెంత పోషించినా చావు తప్పదన్నా మనం చేసిన మంచిచెడ్డలకు మరణం లేదన్నా!

అయితే మనకు ఆలనాపాలనా లేదా?
ఆదరణే లేదా?
అరేయ్! ఆకలి తెలిసిన మనిషి కాదురా ఏలుతున్నదిపుడు

భళాభళి
ప్రాణం జ్ఞానం లేని డబ్బురా పాలించేదిపుడు

భళాభళి
డూడూడూ బసవన్నలమైతే గతుల్లేవు మనకు
తాడో పేడో తేల్చకపోతే తిండిలేదు మనకు
ఈ ప్రెసిడెంట్ పని పట్టకపోతే బ్రతుకులేదు మనకు

వహవా! వినరా ఆంధ్రకుమారా ధీరా వింతగాథ వినరా
ఒరేయ్ ఎవడ్రా నా పని పట్టేది?

నిర్మాణం చేపట్టి అవార్డులు కూడా అందుకున్నారు.

కంచుకోట సినిమాలో 'భం భం భం భం పట పట పట పట భజగోవిందం' అన్న పాట జానపదాలకు కొసరాజు వ్రాసిన అనేక హాస్యగీతాల పద్ధతిలోనే ఉంటుంది.

ఇది కాకుండా నిలువుదోపిడీ చిత్రం కోసం కొసరాజు వ్రాసిన చక్కని బుర్రకథను చూద్దాం.

బుర్రకథలు వ్రాయటంలో కొసరాజు ప్రతిభ గురించి చెప్పుకున్నాం. ఇది మరో ఉదాహరణ.

అద్యంతమూ వ్యంగ్యంగా వినోదంగా నాటి సమాజం మీద కొసరాజు చెణుకులతో సాగుతుంది.

ఆ ఊరి పేరు చుప్పనాతి పల్లె. అక్కడ ఉన్నవారు 'పేరు గొప్ప' వారు.

ఊళ్లోవాళ్ల డబ్బుతో గెలిచిన పంచాయతీ ప్రెసిడెంట్ డబ్బు సారా ఎలా పంచాడు, అవినీతికి ఎలా పాల్పడ్డాడు, మొదలైన విషయాలు ఆరోజే కొసరాజు వ్రాసారు. ఈనాటికీ అదే పరిస్థితి నానాటికీ తీసికట్టుగా పరిణమించడం తెలుగుసమాజం దురదృష్టం.



జీవులెనుబదినాల్గు లక్షల చావుపుట్టుక లిక్కడా
ఎవరు చేసిన పాపుణ్యము లనుభవించే దక్కడా...
పాడు అభిమానాలతో పాపాలు చేసే దిక్కడా
ఉప్పుపాతర్లోన ఉంచీ ఊరవేసే దక్కడా... ॥జీవు॥

ఎద్దుమొద్దని మొగుడిపై కన్నె్రజేసే దిక్కడా
సలసలా కాగేటి నూనెలో జలకమార్చే దక్కడా ॥జీవు॥

స్వంత లాభం చూసుకుంటూ గంతులేసే దిక్కడా
చిత్రగుప్తుని చిఠాదీసి చర్మమొలిచే దక్కడా ॥జీవు॥

మంచి చేసినవాళ్ల పువ్వుల ముంచి తేల్చేదక్కడా ॥జీవు॥

ఈ కథను బుర్రకథ సామ్రాట్ పద్మశ్రీ నాజర్ గానం చేయడం విశేషం.

నిలువుదోపిడీలోనే కొసరాజు వ్రాసిన 'జీవులెను బదినాల్గు లక్షల' కూడా అన్ని విధాలా మంచి పాట.

షావుకారు చుక్కమ్మ (సూర్యకాంతం) భర్త వెంకటరామయ్య (రేలంగి) మాధవపెద్ది గాత్రంతో పాడే పాట అని చెప్తే,ఈ పాట సాహిత్యం చూస్తే సందర్భం ఎవరికైనా అర్థం అయిపోతుంది. ఇటువంటి తత్వాలు కొసరాజు వ్రాసినవి చాలానే ఉన్నా ఈ పాటలో ఇహానికి పరానికి ఉన్న తేడాలను వర్ణిస్తూ వినోదంతోపాటు వైవిధ్యం చూపించారు కొసరాజు.

## 5

పెత్తందార్లు సినిమాలో కూడా కొసరాజు వ్రాసిన 'రామకృష్ణులను కన్న దేశం' అన్న బుర్రకథ ఒకటి ఉంది. ఇదికాక కథానాయకుడు చంద్రం ఆధ్వర్యంలో 'పెత్తనాల పాలెం' ఊరి యువజన సంఘం వాళ్లు ప్రదర్శించే దేశభక్తి గీతం 'నా దేశంకోసం నడుం బిగించి నాగలి పట్టానోయ్' చూడండి.




ఈ పాటకు ముందు కొసరాజు వ్రాసిన ఒక అరుదైన సీసపద్యం 'వ్యర్థమౌ నీటికి ఆనకట్టలు కట్టి' కూడా ఒకటి ఉంది. చూడటానికి వినటానికి బాగానే ఉండే ప్రదర్శన ఇది.



వ్యర్థమౌ నీటికి ఆనకట్టలు కట్టి
దేశ సంపద తీర్చి దిద్దువాడ

వ్యాధి బాధల మాన్పి ఆరోగ్యము ఘటించి
ప్రజలకు సుఖము నేర్పరచువాడ

ధర్మమ్ము నాల్గు పాదమ్ముల నడువంగ
న్యాయమ్ము కొరకు పోరాడువాడ

జీవితమ్మును ప్రజాసేవకే అర్పించి
జాతికి విహితమ్ము సల్పువాడ

చదువు సంధ్యలేదు పదువులేవియు లేవు
కండబలము తోడు గుండె కలదు
మేడి చేతబట్టి బీడైన దున్నెద
ముందు దారి చూపు గాంధీతాత

నా దేశంకోసం నడుం బిగించి నాగలి పట్టానోయ్
జనసామాన్యం సౌఖ్యం కోసం
స్వర్గం క్రిందికి తెస్తానోయ్ ॥నా॥

పాతాళంలో గంగనుదీసి పైరుకు ప్రాణం పోస్తానోయ్
చివికిపోయినా జీవనాడులకు జవసత్వం కల్పిస్తానోయ్ ॥నా॥

సిరులు పొంగినా జీవగడ్డకు పుత్రులమై జన్మించామోయ్
కృషితోనాస్తి దుర్భిక్షమ్మని సమాజమును నిర్మిస్తామోయ్- నవ సమాజమును నిర్మిస్తామోయ్ ॥నా॥

గాంధీ జవహరు దివ్యబోధలూ ముందు దారి చూపెంచెనురా
త్యాగం ధర్మం ఆదర్శంగా ననాగలి జెండా కావలెరా- యీ నాగలి జెండా కావలెరా ॥నా॥

6

వీనస్ మహీజా పిక్చర్స్‌వారి యశోదకృష్ణ (1975) విడుదలకు కొన్ని నెలల ముందు ఆ సినిమాలో పనిచేసిన మహానటుడు ఎస్వీ రంగారావు స్వర్గస్తుల య్యారు. ఈ సినిమా ఆయనకు అంకితం ఇవ్వ బడింది.



ఇందులో కొసరాజు వ్రాసినవి రెండు పాటలు ఉన్నాయి. 'చక్కనివాడే బలే టక్కరివాడే' అని బాల కృష్ణుడి అల్లరి వర్ణించే పాట ఘంటసాల కంఠంలో రాజేశ్వరరావు స్వర సారథ్యంలో సిఎస్ రావుగారి అందమైన చిత్రీకరణలో బాగుంటుంది.

ఈ పాట చూస్తూ ఉంటే ఘంటసాల చివరి సినిమాల్లో ఇది ఒకటి అన్న విషయం తలచుకోకుండా ఉండలేం. అంతకుముందు సంవత్సరమే ఆయన గంధర్వలోకాలకు పయనమైపోయారు.



చక్కనివాడే! బలె టక్కరివాడే!
యశోదమ్మ ముద్దుల కొడుకెంత వాడే?!

కొంటెకాయ పిల్లలను కూర్చుకున్నాడు
గోకులమ్ములో చల్లగ దూరుకున్నాడు
పాలు పెరుగు దించుకొని, జతగాళ్లతో పంచుకొని
దొంగలాగ వెన్నముద్దలు మ్రింగి పొయ్యాడు ॥చక్క॥

పడకమీద ఆలుమగల ప్రక్కనే చేరాడు
గడ్డానికి సిగకూ ముడి గట్టిగ కట్టేశాడు
చాటు నుండి ఈలవేసి చప్పట్లూ చరిచాడు
పట్టబోతె దొరక్కుండ గుట్టుగ దాక్కున్నాడు ॥చక్క॥

కోడలి బుగ&మీద గోరుగాట్లు పెట్టాడు
అత్తకు సైగచేసి వ్రేలుపెట్టి చూపాడు
జుట్లు జుట్లు పట్టి గట్టి కేక పెట్టి
తిట్లు తిట్టుకోని కొట్లాడుతుంటే
ఇరుగుపొరుగు వాళ్ల బిలిచి ఎకసక్కెలాడేడు ॥చక్క॥

దూడల మెడ పలుపు విప్పి ఆవుల కడ వదిలాడు
స్నానమాడు పడుచుల దడిసందున గని న్నాడు
దేవుని పూజలు చేస్తూ నైవేద్యం పెడుతుంటే
నేనే దేవుడనంటూ నోటి నిండ పట్టాడు ॥చక్క॥

ఇదిగాక యాదవులు గోవర్ధనగిరికి పూజచేసే సన్నివేశం కోసం కొసరాజు వ్రాసిన మరో పాట 'ఇంద్రుడితో పని ఏముంది' కూడా ఇందులో ఉంది. గోవర్ధనగిరిధారి, కంసచాణూరసంహారి గోకులకృష్ణుడి పాత్ర వేసింది ఎవరోకాదు అప్పటి బాలనటి శ్రీదేవి.

ఇంతటితో సి.ఎస్. రావు సినిమాల విశేషాలు ముగించి మరికొన్ని కొసరాజు పాటలను వచ్చేసారి చూద్దాం.

(సశేషం)

*Dear TANA Members,*

***Please visit http://matrimony.tana.org, for the new registrations. We encourage our single members to enroll and all others to share this information with their family and friends. We are excited and hoping this initiative leads to many success stories. TANA Matrimonial website not only allows our users to search for a future life partner but also offers a parenting network for families to interact with each other.***



శ్రీ అట్లూరి & జలపతి

# రెండోసారి కరోనా విలయం... మరోసారి సినిమా సంక్షోభం

అయిపోయిందనుకున్న కరోనా కల్లోలం మళ్లీ మొదలైంది. ఇది ఇప్పట్లో ఆగేలా లేదు. 2021తోనే దాదాపుగా కరోనా విజృంభణ అయిపోయింది అని భారతీయులు ఎక్కువమంది భావించారు. దానికి తగ్గట్లే కేంద్ర ప్రభుత్వ పెద్దలు ఇండియా కరోనాని జయించింది అని ఈ ఏడాది జనవరిలో బహిరంగ ప్రకటనలు గుప్పించారు. దానికి తోడు వ్యాక్సినులు వచ్చాయి. ఇంకేముంది... భయ పడాల్సిందేమీలేదు అని అందరూ మామూలు పద్ధతిలోకి వచ్చారు. జనవరిలో విడుదలైన 'క్రాక్', 'మాస్టర్', ఫిబ్రవరిలో వచ్చిన 'ఉప్పెన', మార్చిలో 'జాతిరత్నాలు' కళ్లు చెదిరే కలెక్షన్లు సాధించాయంటే కారణం అందరిలో కరోనా వేవ్ తగ్గిపోయిందని భావన కలగడమే.



రవితేజ కెరీర్‌లోనే అతిపెద్ద విజయంగా క్రాక్ నిలిచింది. కొత్త జంట వైష్ణవ్‌తేజ్, కృతిశెట్టిలతో బుచ్చిబాబుని దర్శకుడిగా పరిచయం చేస్తూ మైత్రి మూవీ మేకర్స్ 18 కోట్ల రూపాయలతో నిర్మించిన ఉప్పెన ఒక సంచలనం. ఈ చిత్రం ఏకంగా థియేటర్లలోనే 40 కోట్ల రూపాయలను కొల్లగొట్టింది. వర్ధమాన నటుడు నవీన్ పొలిశెట్టి, రాహుల్ రామకృష్ణ,

ప్రియదర్శి ముఖ్య పాత్రల్లో స్వప్న సినిమాస్ నిర్మించిన జాతిరత్నాలు మరో సంచలనం. 4 కోట్లు పెట్టి తీస్తే దాదాపు 30 కోట్లు అందుకొంది.

దాంతో జనాలు మళ్లీ థియేటర్లలో సినిమాలు చూసేందుకు ఎగపడుతున్నారని సినిమా నిర్మాతలు, దర్శకులు, హీరోలు సంబరాలు చేసుకున్నారు. కానీ ఒక్కసారిగా కరోనా సెకండ్ వేవ్ ఉప్పెనలా విరుచుకు పడింది. మార్చినెల మధ్యలోనే కేసులు మళ్లీ పెరగడం మొదలయ్యాయి. ఏప్రిల్ రెండోవారానికి విలయ తాండవం మొదలైంది. ప్రతి వీధిలో, ప్రతి అపార్ట్ మెంట్‌లో, ప్రతి ఇంటిలో ఒక కేసైనా కనిపించడం మొదలైంది.

ఏప్రిల్ 9న విడుదలైన పవన్‌కళ్యాణ్ సినిమా వకీల్ సాబ్‌తో అందరికి తీవ్రత అర్థమైంది. సామాన్యంగా పవన్‌కళ్యాణ్ సినిమా అంటే కలెక్షన్ల వరద ఉంటుంది. బాగుంది అని ప్రచారం వస్తే రెండు, మూడు వారాలు భారీ వసూళ్లతో థియేటర్లు కళకళ లాడుతాయి. మూడేళ్ల విరామం తర్వాత పవన్‌కళ్యాణ్ నుంచి వస్తున్న చిత్రం కావడంతో అభిమాన సందోహం ఎక్కువ వుంటుందని భావించారు. అలాగే, వకీల్ సాబ్‌కి మంచి సమీక్షలు వచ్చాయి. జనం నుంచి కూడా మంచి స్పందనే వచ్చింది. అయినా... కూడా నాలుగు రోజుల తర్వాత సినిమా కలెక్షన్లు బాగా పడిపోయాయి. రెండో వీకెండ్ మళ్లీ కలెక్షన్లు పుంజు కుంటాయి అనుకుంటే... విరుద్ధంగా జరిగింది. దాంతో కరోనా రెండో వేవ్ భయం జనాలని థియేటర్ల వైపు వచ్చేందుకు జంకుతున్నారని నిర్ధారణ అయింది. ఇక, వేసవి సెలవుల్లో వసూళ్లతో పండగ చేసుకుందా మనుకున్న చిత్రాలన్నీ వెంటనే వాయిదా బాట పట్టాయి.

### వరుసగా రెండో వేసవి సీజన్ గోవిందా

గత ఏడాది వేసవి సీజన్ దృష్టిలో పెట్టుకొని విడుదలకు రెడీ అయిన సినిమాలన్నీ లాక్డౌన్ కారణంగా వాయిదా పడ్డాయి. ఏడాది తర్వాత అదే పరిస్థితి.

ఈ ఏడాది ఏప్రిల్ 16న విడుదల కావాల్సిన లవ్ స్టోరీ, ఏప్రిల్ 23న రావాల్సిన టక్ జగదీష్, 30న వద్దామనుకున్న విరాటపర్వం ఆగిపోయాయి. కొత్త విడుదల తేదీలెప్పుడో ఎవరికీ తెలియదు. అలాగే, మే నెలలో విడుదల కావలసిన భారీచిత్రాలు... చిరంజీవి, రామ్‌చరణ్ నటిస్తున్న ఆచార్య, వెంకటేష్ మూవీ నారప్ప, బాలకృష్ణ నటిస్తున్న అఖండ, రవితేజ మూవీ ఖిలాడీ కూడా నిరవధికంగా వాయిదాపడ్డాయి. మొత్తంగా వేసవిలో ఒక్క వకీల్ సాబ్ మూవీ మాత్రమే విడుదలైంది.

నిర్మాతలకు, సినిమా థియేటర్ల ఓనర్లకు కోట్ల రూపాయల్లో నష్టం. ముఖ్యంగా థియేటర్ల ఓనర్లు ఇప్పట్లో కోలుకునే స్థితి కనిపించడం లేదు.

విడుదల తేదీలు మారడం కేవలం వేసవి వరకే ఉండబోదు. అంతా మంచి జరిగి... రెండు, మూడు నెలల్లో కరోనా తీవ్రత తగ్గిపోయి జనజీవన స్థితిగతులు పూర్వస్థితికి వస్తే... అప్పుడు అన్ని సినిమాలు విడుదలకు క్యూ కడుతాయి. ఒకే వారం రెండు, మూడు సినిమాలు పోటీపడాల్సి వస్తుంది. థియేటర్లు దొరకడం గగనంగా మారుతుంది. అలాగే, జూన్, జులై, ఆగస్టులో విడుదల కావాల్సిన పెద్ద సినిమాలు కూడా డేట్ మార్చుకోవాల్సిందే.

జూన్‌లో సాయిధరమ్ తేజ్ నటిస్తున్న రిపబ్లిక్, అఖిల్ హీరోగా రూపొందుతోన్న మోస్ట్ ఎలిజిబుల్





బ్యాచిలర్ విడుదల కావాల్సి ఉంది. జులై నెల పూర్తిగా పెద్ద చిత్రాలకి సంబంధించిన వ్యవహారం. ఎన్నో అంచనాలతో రానున్న కెజిఎఫ్ చాప్టర్ 2, ప్రభాస్, పూజ హెగ్డేల భారీ ప్రేమకథాచిత్రం రాధేశ్యామ్, అడివి శేష్ హీరోగా రూపొందుతోన్న మేజర్ చిత్రాలు జులైలో విడుదల కావాలి. కానీ ఇవన్నీ ఇప్పుడు డేట్స్ మార్చుకోవాలి.

ఆగస్టులో విడుదల కావాల్సిన పుష్ప, ఎఫ్ 3 వంటి సినిమాలు కూడా కొత్త డేట్స్ చేసుకుంటాయి. దాంతో, ఏ సినిమా ఎప్పుడు విడుదల అవుతుంది అనే విషయంలో అయోమయం మరికొన్నాళ్లు కొనసాగుతుంది. పూర్తిగా కేసుల తీవ్రత తగ్గేంతవరకు ఖచ్చితమైన తేదీలు అనేవి ఉండవు.

గత ఏడాది నుంచి పేరుకుపోయిన (బ్యాక్ లాగ్) సినిమాలపైనా, ఈ ఏడాది సినిమాల పైనా వడ్డీల భారం తడిసి మోపెడు అవుతుందనడంలో సందేహం అక్కర్లేదు. దానికితోడు షూటింగులు అన్ని నిలిచిపోవడంతో కొన్నేళ్ల పాటు సినీ కార్మికులకు పని ఉండదు. వారి జీవనోపాధికి సమస్య. కరోనా సెకండ్ వేవ్... ఇప్పటికే సంక్షోభంలో ఉన్న చిత్రపరిశ్రమని మరింతగా కుంగదీయనుంది.

### ఓటిటి విడుదలలు ఈసారి తక్కువే

గతేడాది నాని నటించిన వి, సూర్య నటించిన ఆకాశం నీ హద్దురా, కీర్తిసురేష్ మిస్ వరల్డ్, సత్యాదేవ్ హీరోగా రూపొందిన ఉమా మహేశ్వర ఉగ్రరూపస్య, కలర్ ఫోటో వంటి చిత్రాలు థియేటర్లలో విడుదలలు మానేసి నెట్ ఫ్లిక్స్, అమెజాన్, ఆహా వంటి ఓటిటి వేదికలపై డైరెక్ట్ గా విడుదలయ్యాయి. కానీ ఈసారి ఈ పద్ధతిని ఎంచుకునే చిత్రాల సంఖ్య తక్కువే ఉంటుంది. నాని కూడా తన టక్ జగదీష్ సినిమాని థియేటర్లలోనే ప్రదర్శిస్తాను అని పట్టుదలతో ఉన్నాడు. పేరున్న హీరోల చిత్రాలు ఇప్పుడు వీలైనంతవరకు థియేటర్ల కోసమే నిరీక్షిస్తాయి.

దానికితోడు, ఈ ఓటిటి వేదికలు కూడా మునుపటిలా భారీ మొత్తం చెల్లించేందుకు వెనుకాడుతున్నాయి.

ఏతావాతా, ప్రస్తుతం తెలుగు సినిమా పరిస్థితి అయోమయంగా ఉంది. కరోనా విలయతాండవం వీలైనంత త్వరగా తగ్గుముఖం పట్టాలని ప్రార్థించడం తప్ప చేసేదేమి లేదు.




## AROUND THE WORLD

# SHIPPING

**3-5 Days Door to Door Delivery**

Medicines | Food Items | Clothes | Gift Items | And Many More

CALL US NOW AT

**+1 (470) 384-9581**

HANUMA VEGA

INTERNATIONAL COURIER AND LOGISTICS

UNDAVALLI
CONSTRUCTIONS

# PAY 10% NOW

## 0% INTEREST TILL POSSESSION

**668 LUXURY APARTMENTS**

~~2 Bhk~~, 3 Bhk, 4 Bhk & 4 Bhk Duplex from
1200 SFT – 4160 SFT LUXURY FLATS

APRERA APPROVED



## JUST A FEW MINUTES DRIVE FROM VIJAYAWADA AND AP SECRETARIAT

Club House / Swimming Pool / Kids Pool / Multi-Purpose Function Hall / Mini Theatre
Amphitheatre / Cafeteria / Well Equipped Gymnasium / Aerobics / Meditation Hall / Jogging Track
Yoga Room / Health Spa / Children's Play Area / Outdoor Cricket Court / Basket Ball Court
Badminton Court / Shuttle Court / Elder Parks / Squash Court / Table Tennis / World Class Sports









Design By CREATIVE ETHICS.COM +919032932953 (INDIA)

SRIVALLI
PRAVAS
*Your Heaven on Earth*

# LETS YOUR DREAMS COME TRUE

## on VJA - GNT National Highway at KAZA TOLL PLAZA

Bank Loans Available

+1 314 256 9132 (USA) 88 99 11 8888 (INDIA) sales@ucpl.io www.ucpl.io